ప్రపంచంలో అనేక అద్భుతాలున్నాయి. కాని మనిషికన్నా అద్భుతమైనది ఏమీ లేదు.

\- సొఫోక్లిస్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారోకానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలా ఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలోఅటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర నిఘా విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబయి, బెంగళూరు తదితర నగరాల్లో విమానాశ్రయాల్లోనూ ఇతర ప్రాంతాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ రూ.500 కోట్లకుపైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ మధ్యఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవికాదు. అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నాయి. ఇక విమానాల్లో రహస్యంగా తీసుకువస్తున్న మత్తుపదార్థాలు తక్కువేమీ కాదు. ఇద్దరు మహిళలు సూట్‌కేసుల్లో రహస్యంగా వైర్‌బండీళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డారు. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అస్సాంలో వెలుగుచూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలు అంగీకరిస్తున్నారు. ముంబయి మహానగరంలో కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడం లేదు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో భారీగానే సాగుచేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ పోలీసు అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతులు, రైతు కూలీలు,ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అంతేకాదు అత్యంత విలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. మాదకద్రవ్యాలు అప్ఘానిస్థాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. మరొకపక్క మయన్మార్‌లో రెండేళ్ల క్రితం జరిగిన సైనిక తిరుగుబాటు నుంచి మణిపూర్, మిజోరంలలోకి భారీగా మాదకద్రవ్యాలు ప్రవేశిస్తున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్యభారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశభద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది.ఈ యేడాది జనవరి, అక్టోబరు మధ్యకాలంలో మయన్మార్ వలసదారుల నుంచి పద్దెనిమిది ఆయుధాలు, డెబ్బైనాలుగు కోట్ల రూపాయల విలువైన అక్రమ రవాణా వస్తువులు దాదాపు రెండువందల కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. మొత్తం మీద ఈ సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు, తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆమాట కొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకింద నీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మరొకపక్క ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు.జైళ్లకు పంపుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు వేలాది టన్నులకుపైగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది.ఈ జాడ్యం విస్తరించడం అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది.అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.ముఖ్యంగా మాదకద్రవ్యాల సరఫరాలో పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్ర ధారులను కూడా బయటకు తీయాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వ వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్ని దేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, సింగ్‌పూర్, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్ష విధిస్తున్నాయి. పాలకులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టిసారించాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకుంటే తప్ప ఇది ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

> మానవుని నడక నవగ్రహాల మీద కాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.



మాతృశ్రీ అనసూయాదేవి

> అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఎసెన్‌బర్గ్

## ప్రజావాక్కు



### ఇంతకీ మీరేవిట్లు?

ఒకప్పుడు పల్లెల్లో, నగరాల్లో ఈ మాట ఎక్కువగా వినబడేది. మీరేకులం? అంటూ ఎంక్వయిరీ చేయడం అన్న మాట. మీరేవిట్లూ అని అడగడం. అది ఈ మధ్య వినబడడం తగ్గింది. అంటే తెలుసుకోవాలన్న కుతూహలం తగ్గిందని కాదు. వేరే మార్గాల్లో తెలుసుకుంటున్నారు. డైరెక్ట్‌గా కనుక్కోవడానికి ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ పని ఇప్పుడు ప్రభుత్వం చేయబోతుంది అధికారికంగా. మీఇంటికి ప్రభుత్వ అధికారులు లేదా వలంటీర్లు వచ్చి అధునాతన యాప్‌లు, ట్యాబ్‌లు పట్టుకొని మిమ్మల్ని మీరేవిట్లు? అని అడిగి నోట్ చేసుకుంటారు. గమ్మత్తుగా ఉంది కదా! అయినా మంచికే లేండి. కులగణన అని కులాలవారీగా జనాభా లెక్కలు సేకరించి దేశంలో తొంభై ఏళ్లు దాటింది. చివరి సారిగా 1931లో అలా లెక్కించారు. అప్పుడున్న 30కోట్ల జనాభాకు 100కోట్లు అదనంగా చేరింది. ఒక్క షెడ్యూల్ కులాలు, తెగలు తప్పించి మిగతా అన్ని కులాల్ని జనరల్ కేటగిరిలో లెక్కవేస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌సహా కొన్నిరాష్ట్రాలు కులగణనకు పూనుకుంటున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఎవరి మాటలు నమ్మవొద్దు

మేం అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తాం అన్నారుఒకరు.మేంవస్తే బిసిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెడతామని ఇప్పుడు మరొకరు అంటున్నారు.అప్పుడెప్పుడో అన్న మాట ఇప్పటివరకు అమలుకాలేదు.ఇప్పుడు అంటున్న మాటా అమలు కాబోదు. రాజకీయ నాయకుల మాటలు, వారి మేనిఫెస్టోలు ఎప్పటికి అమలుకావు.అలానే ప్రతి యేడాది దీపావళి రోజున రాత్రి పది గంటల తరువాత టపాసులు కూల్చకూడదని, బాంబులు పేల్చకూడదని పోలీసులు విధించే ఆంక్షలు కూడా ఎప్పుడూ నిజంకావు. అర్ధరాత్రి సమయంలోనూ చెవులు చిల్లులు పడేలా చప్పుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### ఆశ నిరాశే

ఎన్నికలు వస్తూంటాయి,పోతుంటాయి. ఆగ్రామం,ఆ వీధిలో అందరూ ఒకరికోసం మరొకరు కలిసి ఉండాలి అనే సోయిపోయింది.జల,శబ్ధ,వాతావరణ కాలుషా ్యన్ని మించిన ప్రమాదస్థాయికి రాజకీయ కాలుష్యం చేరింది. ప్రజాధన వ్యయం పెరిగింది.ఎవరు ఏపార్టీలోగెలిచారో తెలియదు.ప్రతిప్రభుత్వంలో ఉంటారువారే.ఎన్నికైన పార్టీ నుంచి మారితే సభ్యత్వం రద్దయి ఆ ఖాళీ అలాగే ఉంచి తదుపరి ఎన్నికల వరకు రాష్ట్రపతి పాలనలోకి వచ్చేయాలి.

\- వి.ఆర్.ఆర్.ఎ. రాజు, హైదరాబాద్

### అలంకారప్రాయంగా ట్రాఫిక్ సిగ్నల్స్

గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలోని పాతబోయిన్ పల్లి ప్రధాన కూరగాయల మార్కెట్, డైమండ్‌పాయింట్, తార్నాక ఉస్మానియా యూనివర్సిటీ రోడ్డులో సీతాఫల్ మండి టీ జంక్షన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి యేడాది గడుస్తున్నా ఇంతవరకు ప్రారంభించకపోవడం వలన ట్రాఫిక్‌కు విపరీతమైన అంతరాయంకలుగుతుంది.తద్వారా పద్మవ్యూహంలో వాహనాలు చిక్కుకొని వాయుకాలుష్యంతోపాటు సమయం ఇంధనం వృధా అవ్వడం, తరచుగా ప్రమాదాలకు దారితీస్తూ ఉన్నది. ట్రాఫిక్ సిబ్బంది వాహనాలరాకపోకలను నియంత్రణ చేస్తున్న రాకపోకలకు విపరీతమైన జాప్యం జరుగుతున్నది. లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి అలంకారంగా ఉంచడం విచారించదగ్గ విషయం. డైమండ్ పాయింట్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ ఐదు రహదారులకు సరిగా ఉపయోగపడడం లేదని తెలుస్తున్నది. కావున సత్వరమే ఇక్కడ ఉన్న సిగ్నల్స్‌ను సరిచేసి నగరంలో అలంకారప్రాయంగా ఉన్న ఇతర ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

### బి.సి. ముఖ్యమంత్రి!

ప్రతిపక్షంలో ఉండగా బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఏం చేసారు? ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వడం కుదరదని ఖరాఖండిగా చెప్పేశారు. ఆందోళనలు, అలజడులు, గొడవలు ఎందరు ఎన్ని చేసినాససేమిరాఅన్నారు.అలాగే తెలంగాణలోఎన్నికల ముందు బిసిజపంచేస్తున్నారు.బిసిలపై ఎంతోప్రేమను కనబరుస్తున్నారు. బిజెపి పాలిత అతిపెద్ద రాష్ట్రంలో బిసి వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిగా నియమించలేని వారు తెలంగాణలో పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న బిసిని పదవిలోంచి తీసి పడేసిన వారుఇప్పుడు పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామంటున్నారు. వీరి మాటలు నమ్మేటట్టుగా ఉన్నాయా?

-ఎమ్.ఎస్. శర్మ, హైదరాబాద్

### కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈపాలల్లో ప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులువిక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాల కొరకు ప్రజలజీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సామాజిక మాధ్యమాలదే కీలక పాత్ర!

**వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్తవహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి.**



డా.పోలం సైదులు

ప్రస్తుత సమాజంలో చరవాణి (మొబైల్ ఫోన్) జీవితంలోఒకభాగం అయిపోయింది. అది లేకపోతే జీవితమే లేనట్లుగా తయారై, అందులో యువత సామాజిక మాధ్యమాలను వినియోగించడానికే అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. ఒకప్పుడు సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలంటే ఎంతో శ్రమనోడ్చి ఎదురుచూడాల్సి వచ్చేది. కానీ సామాజిక మాధ్యమాల వినియోగం వాడుకలోకి వచ్చాక నైపుణ్యం ఉంటే రాత్రికి రాత్రే సెలబ్రిటీగా అవతారం ఎత్తుతుండడం చూస్తూనే ఉన్నాం. దీనికిగల ప్రధాన కారణం వీక్షకుల సంఖ్య ఎక్కువగా ఉండటం. అంటే ఏదైనా సమాచారాన్ని వ్యాప్తిచేయాలంటే సామాజిక మాధ్యమాలు ఎలా ఉపయోగపడుతున్నాయో అవగతం అవుతుంది. ఎవరైనా, ఎప్పుడైనా, ఏవైనా సంఘటనల నేపథ్యంలో తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడానికి ఒక వేదికగా తయారైపోయింది.అంతెందుకు ఒకప్పుడు సమాజంలో ఏంజరుగుతుందో, జరగబోతుందో అనే విషయాన్ని వివిధ న్యూస్ పేపర్స్, న్యూస్ ఛానల్స్ చూస్తేనే తెలిసేది. కానీ ప్రస్తుతం అరచేతిలోనే అనుక్షణం ఎప్పటికప్పుడు జరిగే విషయాలను తెలుసుకోవడానికి దోహదపడుతుంది. అంటే కారణం సోషల్ మీడియా అని చెప్పకతప్పదు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో సోషల్ నెట్‌వర్క్స్ ఎలాంటి పాత్ర పోషిస్తున్నాయో వేరే చెప్పక్కర్లేదు. ప్రత్యేకంగా ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను వివిధ రాజకీయ పక్షాలు, ప్రభుత్వాలు తమ మనుగడకై ఉపయోగించుకుంటూ సామాన్య మానవునికి అందుబాటులోకి వెళ్లతున్నాయి.2014 పార్లమెంట్ ఎన్నికలలో మొదటిసారిగా నరేంద్ర మోడీ ట్విటర్‌తో ప్రారంభించి ఫేస్‌బుక్, తమ పార్టీ సభ్యత్వాలకై ప్రత్యేక యాప్‌లను ఉపయోగించుకుంటూ అప్పటికే 8 సంవత్సరాలకుపైగా ప్రభుత్వాన్ని నడుపుతున్న యూపిఏ పార్టీ అధికారంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, అవినీతికి పాల్పడ్డారని, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని, మరొకపక్క ఎన్డీయే అధికార పగ్గాలను చేపట్టడానికి సహకరిస్తే నల్లధనాన్ని వెలికితీస్తానని, అవినీతిరహిత పాలన అందిస్తానని, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని, తమ మేనిఫెస్టోను రూపొందించి సామాజిక మాధ్యమాల ప్రచారం కొనసాగించి అధికారం చేపట్టింది. నాటి నుండి నేటివరకు ఆ ప్రభుత్వం ఎలాంటి కార్యకలాపాలను మొదలు పెట్టినా సామాజిక మాధ్యమాల ద్వారా క్షేత్రస్థాయిలోకి సమాచారాన్ని చేర్చగలుగుతున్నారు. దానిని గ్రహించిన మిగతా పార్టీలు సైతం ప్రస్తుత కాలానికనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సామాజిక మాధ్యమాల వినియోగంలో పరిగెడుతున్నాయని చెప్పవచ్చు. నేడు ఒక్కొక్క ఇంట్లో రెండుకుపైగా స్మార్ట్ ఫోన్ల వాడకం కొనసాగుతున్నది. ధనిక,పేద, అక్షరాస్యుడు, నిరక్షరాస్యుడనే బేధాలు లేకుండా వ్యవసాయ కూలీలు,జంతువుల కాపలాదారులు సైతం స్మార్ట్‌ఫోన్లు కలిగిఉండి వివిధ సామాజికమాధ్యమాల్లో అకౌంట్స్ తెరిచి ఉపయోగిస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.అలాగే నేడు ఉన్నతమైన విద్యనభ్యసించి వివిధ రకాల ఉద్యోగాలు చేస్తున్నవారు ఎక్కువగా పట్టణాలు, నగరాలలో నివసించేవారు యాంత్రికపరమైన జీవనాన్ని గడుపుతున్నారు. ప్రభు




త్వాల పనితీరును, రాజకీయపక్షాల వాగ్దానాలను సైతం గమనించలేని పరిస్థితిలో ఉన్నారు. వీరందరూ తీరిక సమయాల్లోసామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడం మూలంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. కావున వీరందరి కోసం అతి సులభంగా వారి వారి సమాచారాన్ని చేరవేయడానికి యూట్యూబ్ ఫేస్‌బుక్,ట్విట్టర్ లాంటి ఎన్నో రకాల యాప్‌లను ఉపయోగించుకొని తమ గెలుపుకోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. తెలంగాణ రాష్ట్రంలో సైతం గతంలో ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పలు సమస్యలకు స్పందిస్తూ వెంటనే పరిష్కారానికై చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ప్రతి నియోజకవర్గం నుండి ప్రతి ఎమ్మెల్యే ప్రతిపక్షనాయకులు సైతం సామాజిక మాధ్యమాలలో ఖాతాలు తెరిచి ఒక ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేసి అనుక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తమ ప్రచార కార్యకలాపాలను గావిస్తున్నారు. గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలన్నా, తమ కార్యకలాపాలను కార్యకర్తలకు తెలియచేయాలనుకున్నా ప్రజల మన్ననలు పొందటానికి ఏ పని చేసినా కేవలం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాపైననే ఆధారపడేవారు. కానీ నేడు ఆ పరిస్థితులు మారి ఏ విషయాన్ని అయినా క్షణాల్లో ప్రజలకు అందచేస్తున్నారంటే కారణం సామాజిక మాధ్యమాలే అని చెప్పకతప్పదు. ప్రతి విషయం, ప్రతి కార్యక్రమాన్ని అప్లోడ్ చేయడానికి, స్పందించడానికంటూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదిగాయి. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్, మెసెంజర్, ఇన్‌స్టాగ్రామ్‌లను ఎక్కువగా వాడుతూ ప్రతి సంఘటనను ప్రతి విషయాన్ని కార్యకర్తలకు చేరువ చేస్తున్నారు. ఎంతగానంటే న్యూస్ ఛానల్స్, పేపర్లు సైతం వాటినిబట్టి వార్తలు రాసుకునే స్థాయికి ఎదిగాయన్నా ఆశ్చర్యం అక్కరలేదు. ఈ మధ్య ప్రజలు సైతం పలురకాల విషయాలను సంఘటనలను సమాచారాలను డ్రాఫ్ట్ ద్వారానో, ఫొటోల ద్వారానో వీడియో రూపంలో గానీ అప్లోడ్‌చేసి ప్రజల్లో రోజురోజుకు ఆదరణను పెంచుకుంటున్నారు. అందుకే ఈ దఫా జరిగే శాసనసభ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరికి టికెట్స్ ఇచ్చారు, వివిధ పార్టీ మేనిఫెస్టో ఏంటి? ఎవరు గెలిస్తే ఏం చేయబోతున్నారు? ఇతరులపై వారు చేసే కామెంట్స్ఏంటి? వివిధ రకాల సర్వేలు ఏంచెబుతున్నాయి? అనే పలు విషయాలను సులభంగా తెలుసుకోవడానికి ఈ మాధ్యమాలు ఉపకరిస్తున్నాయనడంలో నిజం లేకపోలేదు. ఏదిఏమైనప్పటికీ ప్రస్తుత రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏ మీడియా ద్వారానైనాసరే వాస్తవ పరిస్థితులను సమీక్షించి చైతన్యమవ్వడే కాకుండా సమాజాన్ని సైతం జాగృతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉన్నది. ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరు పోటీ చేస్తున్నారు? అందులో సమర్థుడైన వ్యక్తి ఎవరు? ఎవరు నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయగలరు? ఎవరు రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పని చేయగలరు? వాస్తవిక సమాచారాన్ని, వివరాలను వివరిస్తూ ప్రజలకు తెలియచేస్తూ ఓటుహక్కు వినియోగం గురించి మరింత చైతన్యాన్ని కలిగించే విధంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్త వహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి. ●

# నిరుద్యోగులను పట్టించుకోని పార్టీలెందుకు?

నామాల ఆజాద్

అరవై యేళ్ల ఆంధ్ర పాలకుల చేతిలో బందీ అయిన తెలంగాణ నేడు స్వరాష్ట్ర పాలకుల చేతిలో బంది అయింది. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంతో సాగిన పోరాటం సొంత రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుటుంబ ప్రయోజనాలు కాపాడటానికి మాత్రమే పరిమితం అయింది. విశ్వవిద్యాలయాల కేంద్రంగా,విద్యార్థుల అమరుల త్యాగాల పునాదుల మీద సాగిన తెలంగాణ ఉద్యమం గ్రామస్థాయిలో తెలంగాణ వాదానికి బాటలు వేసింది. నాటి పాలకులు, కుహనా ఉద్యమకారులు ఉద్యమ విచ్ఛిన్నానికి పన్నిన కుట్రలను, కుయుక్తులను ఛేధించింది.పోలీసు నిర్బంధాలు, లాఠీ తూటాలు, అక్రమ అరెస్టులు, కేసులకు బెదరకుండా మొక్కవోనిదీక్షతో ఉద్యమం ముందుకు సాగింది. మిలియన్ మార్చ్, సాగరహారం, రైలురోకో, రాస్తారోకో,సకల జనుల సమ్మె లాంటి అనేకరకాల పోరాటాలు, ఉద్యమ జ్వాలలు రాజేయడానికి చేసిన ప్రాణత్యాగాలు స్వరాష్ట్ర సాధనలో అజరామరం. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల పునాదులపైన గద్దెనెక్కిన కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా అమరవీరుల ఆశయాలపై, విద్యార్థుల ఆకాంక్షలపై నీళ్లు జల్లుతూనే ఉన్నది. ఈ తీరు నేడు తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలోపడ్డ చందంగా మారింది. గత ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ విద్యార్థి యువతకు అరచేతిలో వైకుంఠం చూపే హామీలను ఇచ్చారు. కేంద్ర,రాష్ట్ర పాలకులు అధికార పీఠాన్ని అడ్డంపెట్టుకొని ఇచ్చినహామీల్లో ఏఒక్కటి నెరవేర్చకుండా పూర్తిగా విస్మరించారు.విద్యారంగ మనుగడను విద్యార్థి, యువత భవిష్యత్తు జీవితాల్లో ప్రశ్నార్థకంగా మార్చివేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు ఊసే లేదు. గత ఎన్నికల్లో అచ్చేదిన్ అంటూ అధికారంలోకి రాగానే యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, ఇంటికొక ఉద్యోగం అన్న కెసిఆర్ ప్రభుత్వాలు తెలంగాణ విద్యార్థి, యువతను మోసపూరిత మాటలతో నయవంచనకు గురి చేశారు. విద్యార్థిలోకం అగ్రభాగాన నిలబడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ ప్రమాణాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. గతనాలుగు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థిలోకం అనేక అవస్థలు పడుతున్నారు. కెజి నుండి పీజివరకు ఉచిత ఇద్య అందిస్తామని కులాల వారిగా వర్గీకరణ చేసి ప్రారంభించిన గురుకులాలు అద్దె భవనాలలో, అరకొర వసతులతో, కాంట్రాక్టు అధ్యాపకులతో, సరిపడ నిధుల కేటాయింపులు లేక కునారిల్లుతున్నాయి. గురుకులాలు, సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో నాణ్యమైన భోజనం లభించక విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తూ అద్దె భవనాలలో, ఇరుకు గదుల్లో అత్తెసరు వసతులతో చదువుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ నిరాధారణకు గురై నిధులు లేక విద్యాప్రమాణాలు, పరిశోధనలు కుంటుబడి పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయాయి. కష్టపడి చదివి యూనివర్సిటీలో సీటు సంపాదించిన పేద విద్యార్థులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల బూచి చూపి కనీసం హాస్టల్ వసతి కూడా కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ యూనవర్సిటీల్లో నెలకొంది. విద్యను ప్రైవేట్, కార్పొరేట్ వర్గాలకు కట్టబెడుతూ ఎస్సీ,ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీ పేదవర్గాలకు విద్యారంగాన్ని దూరంచేస్తున్నారు. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలు కల్పించి, అభివృద్ధి చేయకుండా రేషనలైజేషన్ పేరుతో వందలాది ప్రభుత్వ పాఠశాలలు మూసివేసింది. హైస్కూల్ నుండి యూనివర్సిటీ స్థాయివరకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీచేయకపోవడంతో విద్యారంగం అగమ్యగోచరంగా తయారైంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యార్థుల మెదడులో కుల,మతాలనే విష బీజాలు నాటుతూ భావి భారత పౌరులను మతోన్మాదులుగా మార్చేందుకు విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే కుతంత్రాలకు పాల్పడుతున్నది. నూతన జాతీయ విద్యావిధానం 2020 అమలుతో దేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలకు పూనుకున్నది. ఉన్నత చదువులు చదివినా సరైన కొలువులేక విద్యార్థి,యువత నిరుద్యోగ కుంపటిలో కూరుకుపోతున్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలన్నీ నేడు నిరుద్యోగ ఖర్ఖానాలుగా మారిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి చదువులకు తగిన ఉద్యోగ,ఉపాధి కల్పనలో ప్రభుత్వాలుపూర్తిగా వైఫల్యం చెందుతున్నారు.ఉన్న ఉద్యోగాలు,ఊడగొడుతూ పేదల ఉద్యోగ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారు.నియామకాలకోసం టియస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షలన్నీ లీకులై ఉద్యోగాల కోసం విద్యార్థి,యువత పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలు అయిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డిలు చేసిన సరైన నోటిఫికేషన్లు లేక కొలువులు రాకబతకలేక భవిష్యత్తు అంధకారంగా మారుతున్నది. విద్యార్థి యువతకు విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేని పార్టీలకు రాష్ట్రాన్ని పాలించే అర్హతలేదు. విద్యారంగ అభివృద్ధిని, విద్యార్థి, యువత భవిష్యత్తును తెలంగాణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన పార్టీల నిజస్వరూపాన్ని ఈ ఎన్నికల్లో బట్టబయలు చేయాల్సిన అవశ్యకత నెలకొని ఉన్నది. గతంలో వారు చేసిన వాగ్దానాలు అమలు ఏ స్థాయిలో ఉన్నదో ఈ ఎన్నికల్లో అడగండి, కడగండి, ప్రశ్నించండి. ●

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తిస్తేనే పేదరిక నిర్మూలన

దుంగ జయరాం

తరతరాలుగా మానవ జాతిని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య పేదరికం. పేదరిక శాపాన్ని రూపుమాపడం అంత సులభంకాదు. పేదరికం నుండి బయట పడడానికి ఒక రోజు చాలదేమోకానీ, పేదరికంలోనికి కూరుకుపోవడానికి ఒక సెకను చాలు. అవి ప్రకృతి ప్రకోపాలు అయినా కావచ్చు. మానవ నిర్మిత చర్యలైనా అవ్వొచ్చు. యుద్ధాలయినా కావచ్చు. లిబియాలో వరదలు, అఫ్ఘానిస్థాన్‌లో భూకంపాలు, ఇజ్రాయిల్ పాలస్తీనామధ్య యుద్ధం రెండు ప్రాంతాలలో పౌరులను పేదలుగా మార్చేశాయి. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనచేతిలో లేదు.కానీ యుద్ధాలు, ఉగ్రవాదం, తీవ్రవాదం లాంటివి ఆపడం మన చేతిలో ఉన్నదే. పేదరికం కొలవడానికి ఒక ప్రమాణం చాలదు. ఇది ఎన్నో అంశాలపై ఆధారపడి ఉంటుంది. సరళంగా చెప్పాలంటే ఒక వ్యక్తి లేదా కుటుంబానికి కనీస జీవన ప్రమాణాలను భరించే ఆర్థిక వనరులు లేని పరిస్థితి పేదరికం అని చెప్పొచ్చు. పేదరికం అనేది కేవలం ఆర్థిక సమస్యకాదు. ఇది ఒక వ్యక్తి ఆదాయం, సమాజంలో గౌరవంగా జీవించేహక్కు రెండింటి కలబోత. వీరు వారి పేదరికానికి తోడుగా ప్రమాదకరమైన ప్రదేశాలలో పనిచేయడం, సరైన గృహ వసతి లేకపోవడం,పోషకాహారాన్ని తినలేకపోవడం, సమన్యాయం పొందలేకపోవడం, రాజకీయశక్తి లేకపోవడం, నాణ్యమైన వైద్యం లభించకపోవడం మొదలైన ఇతర పరిస్థితులను కూడా కలిగి ఉంటారు. అంతర్జాతీయ నివేదికలు ప్రధానంగా ఒక కుటుంబం ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఐక్యరాజ్యసమితి విభాగమైన ఆర్థిక, సామాజిక వ్యవహారాల శాఖ పేదరికం లేని ప్రపంచం కోసం చర్యలను వేగవంతం చేసేలా ఉండాలని, 2030 అజెండాకు అనుగుణంగా స్థిరమైన అభివృద్ధి అనికూడా పరిగణించింది.దాని తీర్మానం 72,233 లో సాధారణ సభ 2018 నుండి 2027 మధ్య కాలాన్ని పేదరిక నిర్మూలన కోసం మూడవ ఐక్యరాజ్యసమితి దశాబ్దంగా ప్రకటించింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2023 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల్లో 1.1 బిలియన్ల (18 శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్లు (47.8శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్లు (34.9శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్లు (9.5శాతం), అరబ్ దేశాలలో 53మిలియన్లు (4.7శాతం)లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలలో 33 మిలియన్లు (4.7శాతం), యూరప్, మధ్య ఆసియా



దేశాలలో రెండు మిలియన్లు (0.2శాతం) మంది పేద ప్రజలు ఉన్నారు.ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్ప ఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566 మిలియన్ల మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే. 1.84 శాతం మంది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారుఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉందని తెలిపింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-06లో 44.3 శాతం నుండి 2019-2021లో 11.8 శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5శాతం నుండి 1.5 శాతానికి తగ్గాయి.తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు, వెనుకబడిన వారి శాతం ఈ కాలంలో 16.4శాతం నుండి 2.7కి విద్యుత్ (29శాతం నుండి 2.1 శాతానికి),గృహ నిర్మాణం 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు, సామాజిక, ఆర్థిక సమూహాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతో సహా పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర, సామాజిక అభివృద్ధి పథకాలు అయిన ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్, ప్రధానమంత్రి జన్-ధన్ యోజన, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన,సంసద్ ఆదర్శ్ గ్రామయోజన, బలహీనవర్గాల ఆర్థిక సాధికారత,ప్రధానమంత్రి గరబీకళ్యాణ్ యోజన, జాతీయ పోషకాహార మిషన్ పోషణ్ మొదలైనవి. ప్రభుత్వాలు చేయవలసిన పని వ్యాపారాలు, పౌర సమాజ సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాలు నెలకొల్పాలి. పేదలందరికీ సమానమైన అభివృద్ధిని సాధించడానికి ఎవరూ మినహాయించబడకుండా లేదా వెనుకబడి ఉండకుండా చూసుకోవడానికి సంక్షేమ పథకాలు ఉండాలి. పరిశ్రమలు స్థాపనకు అనువైన వాతావరణంకల్పించి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నంచేయాలి. గ్రామీణ పేదరికాన్ని రూపుమాపడానికి వ్యవసాయాన్ని ఒకపరిశ్రమగా గుర్తించాలి. దీనికొరకు బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వాలు గ్యారంటీరుగా వ్యవహరించాలి. వ్యవస్థలో అవినీతిని కట్టడి చేయాలి. అందరూ గౌరవంగా జీవించే పరిస్థితులను కల్పించడంద్వారా పేదరికాన్ని పూర్తిగానిర్మూలించడమే అంతిమలక్ష్యంగా పెట్టుకోవాలి.●

# అల్‌షిఫా ఆస్పత్రిలో భారీ సొరంగం

## గుర్తించిన ఇజ్రాయెల్.. ఖండించిన గాజా ఆరోగ్యమంత్రి

**టెల్‌అవీవ్, నవంబరు 20:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం కొనసాగనున్నది. గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుపుతున్నది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఒకేసారి ఐదువేల రాకెట్లతో దాడులకు దిగిన తర్వాత భీకర యుద్ధం మొదలైంది. గాజాలో అతిపెద్ద ఆస్పత్రి అల్‌షిఫా ఆస్పత్రి కేంద్రంగా హమాస్ జరుపుతున్న కార్యకలాపాలపై ఇజ్రాయెల్ ఖండించింది. పట్టుబడిన సైనికుడిని హమాస్ చంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇటీవల డిఫెన్స్ ఫోర్సు అల్‌షిఫా ఆస్పత్రితో పాటు కిండర్‌గార్టెన్‌లలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, విడియోలను ఇజ్రాయెల్ సైన్యం సోషల్ మీడియాలో విడుదల చేసింది. అయితే, అక్టోబరు 7 తర్వాత గాజాలో అనేకమంది ఇజ్రాయెల్ సైనికులు కిడ్నాప్‌నకు గురయ్యారని, దీనిపై సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఐడిఎఫ్ పేర్కొన్నది. అపహరణకు గురైన వారిలో నోహ్‌మార్సియానో అనే 19 యేళ్ల ఇజ్రాయెల్ సైనికుడు ఉన్నాడని పేర్కొంది. అయితే, నోహ్ మృతదేహాన్ని అల్‌షిఫా ఆస్పత్రిలో స్వాధీనంచేసుకున్నది. ఇదిలా ఉండగా.. నోహ్ ఇజ్రాయెల్ వైమానిక దాడిలో మరణించినట్లు హమాస్ ప్రకటించింది.

ఫోరెన్సిక్ దర్యాప్తులో అనేక దాడులకు గురైనట్లు తేలిందని సైన్యం వెల్లడించింది. నోహ్‌ను హమాస్ ఉగ్రవాదులు షిఫా ఆస్పత్రిలో హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధాన ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి తెలిపారు.

అయితే, తాజాగా ఇజ్రాయెల్ అల్‌షిఫా ఆస్పత్రిలో 55 మీటర్ల సొరం గాన్ని గుర్తించినట్లు డిఫెన్స్ ఫోర్స్ పేర్కొంది. గాజాలో సొరంగాలు, బంకర్ల పెద్ద నెట్‌వర్క్ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది.



దీన్ని హమాస్ ఖండించింది. సొరంగంపై ఇజ్రా యెల్ సైన్యం చేసిన ప్రకటన పూర్తిగాఅబద్ధమని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మునీర్ ఎల్ బార్స్ పేర్కొన్నారు. ఎనిమిది రోజులుగా ఆస్పత్రి లోనేఉన్నానని, అలాంటిదేమీ కనిపించలే దన్నారు.

**Ref.C1/196/2023, dt. 16-11-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఫారమ్ నెం. VII

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25,సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢి ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, పెరంటాలపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢి ప్రకటన**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా మన అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా : పశ్చిమగోదావరి | మండలం : వేలేరుపాడు | గ్రామం : పెరంటాలపల్లి

| వరుస సంఖ్య | రి.సర్వే. నెం. | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | అందుగల కట్టడములు | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | --- | 6-42 | పెట్ల శారద భర్త మంగి రెడ్డి | పుంజ | గోదావరి | ఖాళీ స్థలం | సి సి రోడ్ | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | --- |
| 2 | గ్రామ కంఠం | --- | 6-61 | కోపల బుల్లబ్బాయి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | సోలార్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | కోపాల లక్ష్మి | ఇరాన్ షెడ్ షెడ్ , వెదురు గోడలు | సీతా ఫలం-1, టేకు-1 |
| 3 | గ్రామ కంఠం | --- | 6-46 | పెట్ల మురళి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | పెట్ల గౌరమ్మ | కమ్యూని టి హాల్ | సి సి రోడ్ | తాటాకు ఇల్లు | --- |
| 4 | గ్రామ కంఠం | --- | 6-60 | పెట్ల గౌరమ్మ భర్త లచ్చి రెడ్డి | పుంజ | పెట్ల మురళి రెడ్డి | సి సి రోడ్ | కమ్యూని టి బిల్డింగ్ | సి సి రోడ్ | తాటాకు ఇల్లు | --- |
| 5 | గ్రామ కంఠం | --- | 6-24 | పెట్ల నారాయణ రెడ్డి తండ్రి కన్నా రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల శారదమ్మ | సోలార్ పవర్ ప్లాంట్ | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్ | చింత-2, మామిడి-3, నిమ్మ-2, జామ-1, సీతా ఫలం-3, బత్తాయి-1 |
| 6 | గ్రామ కంఠం | --- | 6-25 | పెట్ల భీములమ్మ భర్త కన్నం రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | పెట్ల నారాయ ణ రెడ్డి | సోలార్ పవర్ ప్లాంట్ | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | --- |
| 7 | గ్రామ కంఠం | --- | 7-66 | పెట్ల నరేష్ రెడ్డి తండ్రి రామ కృష్ణ రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పెట్ల సీతమ్మ | పెట్ల గోపాల రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | సీతా ఫలం-10, మామిడి-2, జామ-3 |
| 8 | గ్రామ కంఠం | --- | 6-44 | పెట్ల సీతమ్మ భర్త తమ్మి రెడ్డి | పుంజ | పెట్ల నరేష్ | పెట్ల రామకృష్ణ రెడ్డి | కోపాల అంజనే యుల రెడ్డి | కమ్యూని టి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | రావి-1, నిమ్మ-1, సీతా ఫలం-10, బొప్పాయి-1, వెలగ-1 |
| 9 | గ్రామ కంఠం | --- | 6-50 | పెట్ల రామకృష్ణ రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి | పుంజ | పెట్ల సీతమ్మ | సి సి రోడ్ | కోపాల అంజనే యుల రెడ్డి | కమ్యూని టి హాల్ | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | --- |
| 10 | గ్రామ కంఠం | --- | 6-23 | కోపల అంజనేయ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | పెట్ల శరత్ కుమార్ రెడ్డి | సి సి రోడ్ | కోపాల భీమిరెడ్డి | పెట్ల రామకృష్ణ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , బాత్ రూమ్ | సీతా ఫలం-14, ఖర్జూరం-1 |
| 11 | గ్రామ కంఠం | --- | 6-14 | పెట్ల శరత్ కుమార్ రెడ్డి తండ్రి గోపాల రెడ్డి | పుంజ | పెట్ల గోపాల రెడ్డి | కోపాల అంజనే యుల రెడ్డి | కోపాల సుందర రెడ్డి | పెట్ల నరేష్ రెడ్డి | పెంకిటిల్లు , వంట పాక | --- |
| 12 | గ్రామ కంఠం | --- | 6-15 | పెట్ల గోపాల రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | పెట్ల శరత్ కుమార్ రెడ్డి | కోపాల సుందర రెడ్డి | పెట్ల నరేష్ రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్ , మేకల పాక | సీతా ఫలం-10, రావి-1, బొప్పాయి-1 |
| 13 | గ్రామ కంఠం | --- | 6-13 | కోపల భూమి రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | కోపాల సుందర రెడ్డి | సి సి రెడ్డి | కోపాల వివేక నంద రెడ్డి | కోపాల అంజనే యుల రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్ , వంట పాక | --- |
| 14 | గ్రామ కంఠం | --- | 6-54 | కోపల సుందర్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | కోపాల భీమి రెడ్డి | పెట్ల కమల | పెట్ల గోపాల్ రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్ , మేకల పాక , షాప్ | కొబ్బరి-1, జామ-1, సీతా ఫలం-5, బత్తాయి-1 |
| 15 | గ్రామ కంఠం | --- | 6-26 | పెట్ల కమల భర్త సత్యనారాయణ రెడ్డి | పుంజ | కోపాల యశోద | కోపాల వివేకనం ద రెడ్డి | పెన్నెల దేవి రెడ్డి | కోపాల సుందర రెడ్డి | ఇరాన్ షీట్ షెడ్ , వంట పాక | సీతా ఫలం-2 |
| 16 | గ్రామ కంఠం | --- | 6-34 | కోపల వివేకనంద రెడ్డి తండ్రి సుందర రెడ్డి | పుంజ | పెట్ల కమల | సి సి రోడ్ | పెన్నెల దేవి రెడ్డి | కోపాల భీమి రెడ్డి | పెంకిటిల్లు , వంట పాక , మేకల పాక | --- |
| 17 | గ్రామ కంఠం | --- | 6-8 | కోపల భరత్ కుమార్ రెడ్డి తండ్రి దశరథ రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం ఫారెస్ట్ | కోపాల దశరథ రెడ్డి | కోపాల శారద మ్మ | పెంకిటిల్లు , వెదురు మట్టి గోడలు | చింత-7, ఆరె -8 |
| 18 | గ్రామ కంఠం | --- | 6-7 | కోపల దశరథ రెడ్డి తండ్రి పొట్టు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ | పెట్ల విశాలక్ష్మి | కోపాల భరత్ కుమార్ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్ , పూర్తి కానీ బాత్ రూమ్ | సీతా ఫలం-7 |
| 19 | గ్రామ కంఠం | --- | 6-11 | పెట్ల దేవమ్మ భర్త సూరపు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కోపాల చిన్న శివాజీ రెడ్డి | కోపాల విశ్వనాద రెడ్డి | కోపాల విశాలక్ష్మి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్ , పూర్తి కానీ బాత్ రూమ్ | కుంకుడు -1, సీతా ఫలం-2 |
| 20 | గ్రామ కంఠం | --- | 6-22 | కోపల చిన శివాజీ రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి | పుంజ | వాళ్ళ దేవమ్మ | ఖాళీ స్థలం | కోపాల పెద్ద విశ్వ నాద రెడ్డి | కోపాల విశాలక్ష్మి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్ | --- |
| 21 | గ్రామ కంఠం | --- | 6-16 | పెట్ల విశాలాక్షి భర్త ఆది రెడ్డి | పుంజ | సి సి రోడ్ | వాళ్ళ రామ్ కుమార్ రెడ్డి | వాళ్ళ దేవమ్మ | కోపాల దశరథ రెడ్డి | ఏసి షీట్ షెడ్ , వెదురు గోడలు | సీతా ఫలం-2, మామిడి-1 |
| 22 | గ్రామ కంఠం | --- | 6-12 | పెట్ల రామ్ కుమార్ రెడ్డి తండ్రి సూరపు రెడ్డి | పుంజ | పెట్ల విశాలక్ష్మి | ఫారెస్ట్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఏసి షీట్ షెడ్ | సీతా ఫలం-4, కుంకుడు-1 |
| 23 | గ్రామ కంఠం | --- | 6-6 | పెన్నెల దేవి రెడ్డి తండ్రి సరపు రెడ్డి | పుంజ | పెట్ల రమణ మ్మ | సి సి రోడ్ | కోపాల అర్జున్ రెడ్డి | కోపాల వివేక నంద రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , పెంకిటిల్లు , బాత్ రూమ్ | మామిడి-2 |
| 24 | గ్రామ కంఠం | --- | 6-3 | పెన్నెల మురళీ రెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | పెట్ల రమణ మ్మ | పెన్నెల దేవి రెడ్డి | కోపాల అర్జున్ రెడ్డి | పెట్ల కమల | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , పెంకిటిల్లు | సీతా ఫలం-2 |
| 25 | గ్రామ కంఠం | --- | 6-41 | కోపల యశోద భర్త కృష్ణ రెడ్డి | పుంజ | కోపాల చైతన్య రెడ్డి | కోపాల సుందర రెడ్డి | పెట్ల కమల | కోపాల సుధాకర్ రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్ హౌస్ | చింత-2, బొప్పాయి-1, సీతా ఫలం-10, అరటి-2, మునగ-1, వెలగ-1 |
| 26 | గ్రామ కంఠం | --- | 6-43 | కోపల సుధాకర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | పుంజ | కోపాల చైతన్య రెడ్డి | కోపాల సుందర రెడ్డి | కోపాల యశోద | ఖాళీ స్థలం | ఆర్ సిసి బిల్డింగ్ హౌస్ | --- |
| 27 | గ్రామ కంఠం | --- | 6-19 | పెట్ల రమణమ్మ భర్త సహదేవ్ రెడ్డి | పుంజ | పెట్ల తులసి రెడ్డి | పెన్నెల మురళీ రెడ్డి | పెట్ల మహేష్ | కోపాల చైతన్య రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ హౌస్ , వంట పాక | మునగ-1, మామిడి-1, సీతా ఫలం-5, బొప్పాయి -1 |
| 28 | గ్రామ కంఠం | --- | 6-35 | పెట్ల తులసి రెడ్డి భర్త పొట్టు రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | పెట్ల రమణ మ్మ | పెట్ల మహేష్ రెడ్డి | కోపాల చైతన్య రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | సీతా ఫలం-2 |
| 29 | గ్రామ కంఠం | --- | 6-20 | పెట్ల మహేష్ రెడ్డి తండ్రి తులసి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కోపాల అరవింద రెడ్డి | కోపాల గోవింద రెడ్డి | పెట్ల తులసి రెడ్డి | పెంకిటిల్లు | సీతా ఫలం-2, జామ-2 |
| 30 | గ్రామ కంఠం | --- | 6-27 | కోపల అర్జున్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | కోపాల అరవింద రెడ్డి | సి సి రోడ్ | కోపాల రాంబాబు రెడ్డి | పెన్నెల దేవి రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , వంట పాక , బాత్ రూమ్ , మేకల పాక , పశువుల పాక | సీతా ఫలం-4 |
| 31 | గ్రామ కంఠం | --- | 6-28 | కోపల అరవింద్ రెడ్డి తండ్రి రాజు రెడ్డి | పుంజ | పెట్ల మహేష్ రెడ్డి | సి సి రోడ్ | కోపాల రాంబాబు రెడ్డి | పెన్నెల మురళీ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , వంట పాక | సీతా ఫలం-4 |
| 32 | గ్రామ కంఠం | --- | 6-29 | కోపల పెద్ద విశ్వనాథ్ రెడ్డి తండ్రి పొట్టు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల చిన్న విశ్వనాద రెడ్డి | వాళ్ళ దేవమ్మ | పెంకిటిల్లు , వెదురు మట్టి గోడలు , వంట పాక | సీతా ఫలం-20, చింత-1, బొప్పాయి-3, టేకు-1, నిమ్మ-1 |
| 33 | గ్రామ కంఠం | --- | 6-30 | కోపల విశ్వనాథ్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల పెద్ద శివాజీ రెడ్డి | కోపాల పెద్ద విశ్వనాథ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , ఏసి షీట్ షెడ్ , వంట పాక , మేకల పాక , కిరాణా షాప్ | రావి-2, జామ-1, చింత-1, కరివేపాకు-1 |
| 34 | గ్రామ కంఠం | --- | 6-9 | కోపల పెద శివాజీ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కోపాల బుచ్చ మ్మ | వాళ్ళ లక్ష్మమ్మ | కోపాల పెద్ద విశ్వ నాద రెడ్డి | పెంకిటిల్లు , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , మేకల పాక , పశువుల పాక | జామ-1, సీతా ఫలం-2, మామిడి-1 |
| 35 | గ్రామ కంఠం | --- | 6-56 | కోపల రాంబాబు రెడ్డి తండ్రి మంగి రెడ్డి | పుంజ | కోపాల గోవింద రెడ్డి | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల అర్జున రెడ్డి | పెంకిటిల్లు , సిసి ఫ్లోరింగ్ , వంట పాక , మేకల పాక , పశువుల పాక | సీతా ఫలం-10, మామిడి-2, చింత-1, బొప్పాయి -2 |
| 36 | గ్రామ కంఠం | --- | 6-4 | పెన్నెల భానుమతి భర్త మాధవ రెడ్డి | పుంజ | కొట్నేటి కుసుమ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | కోపాల గోవింద రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , వంట పాక | జామ-1, సీతా ఫలం-2, మామిడి-1 |
| 37 | గ్రామ కంఠం | --- | 6-45 | కొట్నేటి కుసుమ భర్త సత్యనారాయణ రెడ్డి | పుంజ | పెన్నెల రామి రెడ్డి | పెన్నెల భానుమ తి | ఖాళీ స్థలం | కోపాల గోవింద రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | సీతా ఫలం-1 |
| 38 | గ్రామ కంఠం | --- | 6-32 | పెన్నెల మారుతి రెడ్డి భర్త లచ్చి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | పెన్నెల వెంకటేశ్వ ర రెడ్డి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | సీతా ఫలం -4, మామిడి-1, పనస-1, బత్తాయి-1 |
| 39 | గ్రామ కంఠం | --- | 6-53 | కోపల చైతన్య రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | పెట్ల కమల | పెట్ల రమణ మ్మ | కోపాల యశోద | పెంకిటిల్లు | --- |
| 40 | గ్రామ కంఠం | --- | 6\63 | కోపల చిన్న రాంబాబు రెడ్డి తండ్రి సోమి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కిరణం కొట్టు (కోపాల చిన్న విశ్వనాద రెడ్డి) | దారి | ఏసి షీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ | రావి-1 |
| 41 | గ్రామ కంఠం | --- | 6-49 | కోపల రవి కుమార్ రెడ్డి తండ్రి రాంబాబు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కోట్ల విమల | కోపాల చిన్న రాంబాబు | గవర్న మెంట్ షాప్స్ షెడ్ (ఐరన్ షీట్ షెడ్) | ఏసి షీట్ షెడ్ , ఇటుకల సిమెంట్ గోడలూ, సిసి ఫ్లోరింగ్ , వంట పాక , షాప్ | చింత-2, మామిడి-2, సీతా ఫలం-5 |
| 42 | గ్రామ కంఠం | --- | 6-48 | పెట్ల బాల కృష్ణ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | గవర్న మెంట్ ఐరన్ షీట్ షెడ్ | కిరణం కొట్టు (కోపాల చిన్నం విశ్వనాద రెడ్డి) | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , కిరాణా షాప్ | చింత-12, కుంకుడు-6, మామిడి-6, పనస-2, సీతా ఫలం-12 |
| 43 | గ్రామ కంఠం | --- | 6-37 | కోపల సావిత్రి భర్త బజారు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పెట్ల చిరంజీవి రెడ్డి | పెట్ల రాజేశ్వరి | కోపాల దమ యంతి | పెంకిటిల్లు | --- |
| 44 | గ్రామ కంఠం | --- | 6-56 | కోపల జగదంబా D/o బజారు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ | ఖాళీ స్థలం ఫారెస్ట్ | కప్పేల బాబు రావు రెడ్డి | పెంకిటిల్లు | జీడి మామిడి-6 |
| 45 | గ్రామ కంఠం | --- | 6-18 | పెట్ల నరసింహారెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | పెట్ల చిరంజీవి రెడ్డి | సి సి రోడ్ | సి సి రోడ్ | పెట్ల జానకి | తాటాకు ఇల్లు | మామిడి-1, నిమ్మ-1 |
| 46 | గ్రామ కంఠం | --- | 6-39 | పెట్ల చిరంజీవి రెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | పెట్ల రాజమ్మ | పెట్ల నరసింహా రెడ్డి | సి సి రోడ్ | పెట్ల శివాజీ రెడ్డి | పెంకిటిల్లు | మునగ-2, నిమ్మ /డబ్బా -1, చింత-1, గులాబీ జామ -1, నారింజ-1 |
| 47 | గ్రామ కంఠం | --- | 6-16 | కోపల కసి రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పెట్ల చిరంజీవి రెడ్డి | సి సి రోడ్ | పెట్ల రాజేశ్వరి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , ఏసి షీట్ వంట పాక ,పశువుల పాక | జామ-1, ఎర్ర చందనం -3, మామిడి-2, చింత-2, పనస-2 |
| 48 | గ్రామ కంఠం | --- | 6-52 | పెన్నెల లచ్చి రెడ్డి తండ్రి మంగి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | దారి ఫారెస్ట్ | ఫారెస్ట్ | కోపాల కాసి రెడ్డి (వంట పాక) | పెంకిటిల్లు | జీడి మామిడి-6, సీతా ఫలం-4, డబ్బా -1, నారింజ-1 |
| 49 | గ్రామ కంఠం | --- | 10-30 | కప్పేల బాబు రావు రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ | ఫారెస్ట్ | కోపాల యశోద | ఏసి షీట్ షెడ్స్-2, వెదురు మట్టి గోడలు , వంట పాక | మామిడి-1, బొప్పాయి-2 |
| 50 | గ్రామ కంఠం | --- | 6-22 | కోపల యశోద భర్త ముత్యాలు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ (జీడి మామిడి తోట) | కప్పేల బాబురా వు రెడ్డి | కప్పేల సరోజినీ | పెంకిటిల్లు , వంట పాక | చింత-1, టేకు-1, జీడి మామిడి-2 |
| 51 | గ్రామ కంఠం | --- | 6-2 | కప్పేల సరోజినీ భర్త శ్రీనివాస రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ | కోపాల యశోద | కప్పేల హరిబా బు రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , బాత్ రూమ్ | చింత-1, సీతా ఫలం-2, జీడి మామిడి-3 |
| 52 | గ్రామ కంఠం | --- | 6-1 | కప్పేల హరిబాబు రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ | కప్పేల సరోజినీ | వాళ్ళ లక్ష్మమ్మ | పెంకిటిల్లు , వంట పాక , బాత్ రూమ్ , కిరాణా షాప్ | మునగ-2, నిమ్మ-3, మామిడి-1, చింత-1, సీతా ఫలం-4, రావి-2 |
| 53 | గ్రామ కంఠం | --- | 6-55 | కోట్ల చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి భీమి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ | కప్పేల హరి బాబు రెడ్డి | కోపాల పెద్ద శివాజీ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , కిరాణా షాప్ | సీతా ఫలం-2 |
| 54 | గ్రామ కంఠం | --- | 6-47 | పెట్ల లక్ష్మమ్మ భర్త వీరపు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఫారెస్ట్ | కప్పేల హరి బాబు రెడ్డి | కోపాల పెద్ద శివాజీ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , పెంకిటిల్లు , బాత్ రూమ్ | కొబ్బరి-1, రావి-1, పాల చెట్టు -1, సీతా ఫలం-3, కరివేపాకు-1 |
| 55 | గ్రామ కంఠం | --- | 6-5 | పెన్నెల బాలనంద రెడ్డి తండ్రి వెంకటేశ్వర రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | సి సి రోడ్ | పెన్నెల వెంకటేశ్వ ర రెడ్డి | ఖాళీ స్థలం | పెంకిటిల్లు | సీతా ఫలం-5 |
| 56 | గ్రామ కంఠం | --- | 6-33 | కోపల శారదమ్మ భర్త బాబు రావు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల భరత్ కుమార్ రెడ్డి | పెట్ల నారాయ ణ రెడ్డి | తాటాకు ఇల్లు | --- |
| 57 | గ్రామ కంఠం | --- | 7-55 | పెట్ల రాజేశ్వరి భర్త దేవిరెడ్డి | పుంజ | సి సి రోడ్ | పెట్ల చిరంజీవి రెడ్డి | కోపాల దమయం తి | కోపాల కాశిరెడ్డి | RCC బిల్డింగ్ సిమెంట్ గోడలు, సి.సి. ఫ్లోరింగ్. | సీతాఫలం-1, జామ-4, పాల చెట్లు -1 |
| 58 | గ్రామ కంఠం | --- | 7-37 | పెన్నెల జయశ్రీ భర్త రామిరెడ్డి | పుంజ | రోడ్ | కొట్నేటి కుసుమ | పెన్నెల గోవిందరె డ్డి | ఖాళీ స్థలం | RCC స్లాబ్ బిల్డింగ్ | సీతాఫలం-4 |
| 59 | గ్రామ కంఠం | --- | 7-6 | కోపల లక్ష్మి భర్త చిన్న రవికుమార్ రెడ్డి | పుంజ | స్కూల్ | ఖాళీ స్థలం | గోదావరి | కోపాల బుల్లబా యి రెడ్డి | తాటాకు ఇల్లు | --- |
| 60 | గ్రామ కంఠం | --- | 7-15 | పెన్నెల ప్రతాప్ రెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి | పుంజ | పెన్నెల మూర్తిరెడ్డి | సి.సి.రోడ్ | పెన్నెల బాలానం దరెడ్డి | ఖాళీ స్థలం | RCC స్లాబ్ బిల్డింగ్ | మామిడి-1, చింత-2, సీతాఫలం-10 |
| 61 | గ్రామ కంఠం | --- | 7-4 | కొండ్ల విమల భర్త ప్రసాద్ రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | AC షీట్ షెడ్ | సీతాఫలం-2 |
| 62 | గ్రామ కంఠం | --- | 7-52 | పెట్ల జానకి భర్త బాలకృష్ణ రెడ్డి | పుంజ | పెట్ల శివాజీ రెడ్డి | సి.సి.రోడ్ | ఖాళీ స్థలం | పెట్ల నరసింహా రెడ్డి | RCC స్లాబ్ బిల్డింగ్ | సీతాఫలం-12, చింత-6, మామిడి-5, జీడి -3, పనస-1 |
| 63 | గ్రామ కంఠం | --- | 7-58 | కోపల గోవిందా రెడ్డి తండ్రి మంగిరెడ్డి | పుంజ | దారి | కోపాల రాంబా బురెడ్డి | పెట్ల మహేష్రెడ్డి | పెన్నెల భానుమ తి | RCC స్లాబ్ బిల్డింగ్ | సీతాఫలం -4, జామ-2 |
| 64 | గ్రామ కంఠం | --- | 7-35 | కోపాల బుజ్జమ్మ భర్త రాజిరెడ్డి | పుంజ | కోపాల పెద్ద శివాజీరెడ్డి | ఖాళీ స్థలం | కోపాల పెద విశ్వనాద రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు మట్టి గోడలుతో | బొప్పాయి-2 |
| 65 | గ్రామ కంఠం | --- | 7-60 | పెట్ల శివాజీరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | పెట్ల జానకి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | AC షీట్ షెడ్ | మామిడి-5, సీతాఫలం -5, పనస-1, వెలగ-1 |
| 66 | గ్రామ కంఠం | --- | 7-57 | కోపాల దమయంతి భర్త బజార్ రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పెట్ల చిరంజీవి రెడ్డి | గవర్న మెంట్ టాంబూ షెడ్ | కోపాల సావిత్రి | RCC స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ | బొప్పాయి-1, సీతాఫలం -2, మామిడి-2 |
| 67 | గ్రామ కంఠం | --- | --- | M.P.U.P.స్కూల్ | పుంజ | సి సి రోడ్ | కోపాల లక్ష్మి | గోదావరి | సోలార్ | RCC స్లాబ్ బిల్డింగ్ | --- |
| 68 | గ్రామ కంఠం | --- | --- | సోలార్ పవర్ ప్లాంట్ | పుంజ | సి సి రోడ్ | కోపాల బుల్లబ్బా యిరెడ్డి | స్కూల్ | పెట్ల నారాయ ణరెడ్డి | ఐరన్ షీట్ షెడ్ విత్ ఐరన్ వాల్స్ . | --- |
| 69 | గ్రామ కంఠం | --- | --- | శ్రీ రామ కృష్ణ ముని మఠం (శివాలయం) | పుంజ | కాలువ | కాలువ | ఖాళీ స్థలం | కాలువ | గుడి | మామిడి-500, పనస-500, కొబ్బరి -6, రావి-1, చింత-1, బత్తాయి-10, సపోటా-20, నిమ్మ-10, జామ-10, నాగమల్లి-3, మందార-2, రామ బాణాలు -4 |

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములోగాని వుంటే అటువంటి భూములలో ప్రోజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం



# రష్యా సైనికుడిని కాల్చివేసిన ఉక్రెయిన్ స్నైపర్

**ఉక్రెయిన్, నవంబరు 20:** 'సైనిక చర్య' పేరిట తమ భూభాగంలోకి అడుగుపెట్టిన రష్యా దళాలతో దాదాపు యేడాదిన్నరకుపైగా ఉక్రెయిన్ సైన్యం పోరు సాగిస్తోంది. యుద్ధంలో భాగంగా తాజాగా ఓ ఉక్రెయన్ స్నైపర్ (షార్ప్ షూటర్).. చాలా దూరం నుంచి రష్యా సైనికుడిని కాల్చివేసినట్లు తెలుస్తోంది. ఏకంగా రెండున్నర మైళ్ల దూరం నుంచి ఈ షార్ప్ షూటర్ గురిచూసి కాల్చినట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసెస్ విభాగానికి చెందిన ఓ స్నైపర్.. 3.8 కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యా సైనికుడిని కాల్చి చంపినట్లు ఆ విభాగం అధికారికంగా ధ్రువీక రించింది. ఈ క్రమంలోనే షార్ప్ షూటింగ్‌లో అతడు ప్రపంచ రికార్డు నెలకొల్పినట్లు ఉక్రెయిన్ మీడియాకు తెలిపింది. గతంలో 2017లో కెనడియన్ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన ఓ స్నైపర్. ఇరాక్‌లో 3.54 కి.మీ. దూరంలో ఉన్న శత్రువును కాల్చి చంపాడు. అంతకు ముందు, 2009లో ఓ బ్రిటిష్ స్నైపర్.. అఫ్గానిస్థాలోని తాలిబన్ ఫైటర్‌ను రెండున్నర కి.మీ. దూరం నుంచి చంపేశాడు. ఇప్పుడి రికార్డులను ఉక్రెయిన్ స్నైపర్ అధిగమించి నట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

2022 ఫిబ్రవరిలో సైనికచర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగిన విషయం విదితమే. అప్పటినుంచి రెండు దేశాల మధ్య పోరు కొనసాగు తూనే ఉంది. ఈయుద్ధంలో ఇప్పటివరకు ఇరువై పులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పో యారు. లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

# నౌక హైజాక్‌లో మా పాత్ర లేదు: ఇరాన్




**టెహ్రాన్,నవంబరు 20 :** జపాన్ నిర్వహిస్తున్న ఓ కార్గోనౌకహైజాక్ ఉదంతంలో ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ హైజాక్‌లో తమపాత్ర లేదని స్పష్టం చేసింది. మరో పక్క ఇజ్రాయెల్ మాత్రం ఈనౌక అపహరణ వెనుక ఇరాన్‌పాత్ర ఉందని బలంగా ఉందని వాదిస్తోంది. ఇక జపాన్ ప్రభుత్వ బృందాలు ఈ నౌకను విడిపించడానికి పనిచేస్తున్నాయి.తుర్కియో నుంచి భారత్‌కు వస్తున్న గెలాక్సీ లీడర్ నౌకను యెమెన్ వద్ద హౌతీ హైజాక్ చేయడంలో తమ పాత్ర ఏమాత్రం లేదని ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ ప్రతినిధి నాస్సెర్ కనానీ ఓ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రాంతంలోని సంస్థ స్వతంత్రంగా వారి ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తోందని గతంలో మేము ఎన్నోసార్లు చెప్పాము. ఇక ఇజ్రాయెలీలు వారి పరాజయంపై నుంచి దృష్టి మళ్లించడానికి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు అని పేర్కొన్నారు. మరోవైపు ఈ నౌక జపాన్‌కు చెందిన ఓ సంస్థ నిర్వహిస్తోందని గుర్తించారు. తాజాగా జపాన్ ఈ హైజాక్‌పై స్పందించింది. జపాన్ ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తోందని ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. పరిష్కారానికి కేబినెట్ సెక్రటరీ పని చేస్తున్నారని వెల్లడించారు. జపాన్‌కు చెందిన నిప్పన్ యూసేన్ అనే సంస్థ ఈ నౌకను నిర్వహిస్తోంది. ఈఘటనపై ఆ సంస్థ దీనిపై స్పందిస్తూ.. ప్రస్తుతం రవాణా శాఖ విదేశాంగ శాఖలు సమచారాన్ని సేకరిస్తున్నాయి. నౌక విడిపించడానికి సంబంధించి ఆయా దేశాలతో చర్చిస్తున్నాయి అని జపాన్ కేబినెట్ సెక్రటరీ హిరోకాజు మట్సునో పేర్కొన్నారు. మరోవైపు హౌతీ రెబల్స్ ప్రతినిధి యాహ్యా అల్ సరయా మాట్లాడుతూ ఆ నౌక ప్రస్తుతం యెమెన్ దేశ తీరం లోనే ఉందని వెల్లడించారు. ఈ నౌక ఇజ్రాయెల్‌కు చెందిందని అతడు పేర్కొన్నాడు. ఈ నౌకలో బల్గేరియా, ఫిలిప్పీన్స్ మెక్సికో, ఉక్రేయిన్‌కు చెందిన సిబ్బంది ఉన్నారు. అందులో తమ దేశస్థులు ఎవరూ లేరని ఇజ్రాయెల్ వెల్లడించింది. భారతీయులూ లేరని ధ్రువీకరించింది. ఇరానియన్ ఉగ్రవాద చర్యగా అభివర్ణించింది. ఈనౌక బ్రిటన్ కంపెనీ యాజమాన్యం లోనిదని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. రే కార్ క్యారియల్స్ అనే సంస్థ ఈ నౌక యమంలోని దని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు.

# జైషే మొహమ్మద్ ఉగ్రవాది తాజ్ మహ్మద్ కాల్చివేత!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ సభ్యుడు తాజ్ మహ్మద్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపినట్లు తెలుస్తోంది. అనేక హింసాత్మక ఉగ్రవాద ఘటనలతో సంబంధ మున్న మోస్ట్ వాంటెడ్ జైష్ ఇ మహ్మద్ ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్‌కు తాజ్ మహ్మద్ రైట్ హ్యాండ్, సమీపబంధువు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, జైషే ముఠాలో అత్యంత కీలకమైన ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్. ముఖ్యంగా ఇండియాలో పఠాన్‌కోట్, నగ్రోటా, యూరీ, పుల్వామా వంటి ఉగ్రదాడుల్లో అతనిదే కీలకపాత్ర. 1999లో అఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్‌లో భారత విమానాన్ని హైజాక్ చేసిన ఘటనలో రవూఫ్ ప్రధాన సూత్రధారి.

అంతేగాక, 2001లో భారత పార్లమెంట్‌పై ఉగ్రదాడి, 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో భారత వాయుసేన స్థావరంపై దాడి, అలాగే 2014,2019 మధ్య భద్రతా సిబ్బందిపై జరిగిన అనేక దాడుల్లో సూత్రధారిగా ఆరోపణలున్నాయి. 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 42 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఛార్జిషీట్‌లో రౌఫ్ అస్గర్, మసూద్ అజర్ పేర్లు ఉన్నాయి.

# శోభాయమానంగా అయ్యప్ప భజన. కార్తీక సోమవారం శివాలయాలు భక్తులతో కళకళ



గన్నవరం నవంబర్ 20 ప్రభాతవార్త. స్థానిక గన్నవరం రోడ్లు మాదల శివరాం ప్రసాద్ (బుజ్జి ) ఇంటి వద్ద అయ్యప్ప చద్ది భజన కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. భగవాన్ నామ సంకీర్తనతో స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తులు పేడతుల్లి ఆడే కార్యక్రమం భక్తుల్ని విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాజు మాస్టారు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పామర్తి నరసయ్య గోపీనాథ్ భగవన్నామ సంకీర్తన చేయడం జరిగింది. శ్రీమన్నారాయణ పండు స్వామి, బెజవాడ శ్రీనివాసరావు గురుస్వామి ఆరేపల్లి మోహన్ రావు గురుస్వామి గురుస్వామి ఎం దూరి నరసింహ గురుస్వామి, అధిక సంఖ్యలో అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు. కార్తీక సోమవారం పరిష్కరించుకొని బస్టాండ్ సెంటర్లో గల శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో మెట్ల కోనేరు వద్ద గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు నిర్వహించారు. భక్తులు ఆలయంలో దీపాలు వెలిగించడం



జరిగింది. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ప్రభుత్వ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ ఉంచండి : అధికారులకు కలెక్టర్ వెంకటేష్ ఆదేశం

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో ప్రభుత్వ పనులు నిర్ణీత సమయంలో చేపట్టని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో ఉంచాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జిల్లాలో రోడ్లు, ప్రాధాన్యతా భవనాలు, జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ ద్వారా జాతీయ రహదారుల విభాగంలో 5 రోడ్ల నిర్మాణ పనులకు టెండర్లు పూర్తి అయి ఎల్.ఓ ఇచ్చిన 7 రోజులలోగా అగ్రిమెంట్ చేయవలసిన కాంట్రాక్టర్లు సంబంధింత శాఖాధికారులు ఎల్.ఓ ఇచ్చి 45 రోజులు పూర్తి కావస్తున్నప్పటికీ ఇంకా అగ్రిమెంట్లు పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంట్రాక్టర్లు రోడ్ల పనులు పూర్తి చేయకపోవడం చేత ప్రజలకు ప్రభుత్వంపై వ్యతిరేక ప్రభావం కలిగే అవకాశం ఉందని, వెంటనే కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని, నోటీసులకు స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో ఉంచాలని కలెక్టర్ రోడ్లు భవనాల శాఖాధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అధిక ప్రాధాన్యత గల రోడ్ల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. కొయ్యలగూడెం, రమణక్కపేట, అగిరిపల్లి, బొర్రంపాలెంలలో చేపట్టిన పీహెచ్సి భవనాల నిర్మాణ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను కూడా వెంటనే పూర్తి చేయాలనీ, పూర్తి చేసిన భవనాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**–పనిచేసే వాళ్ళను ప్రోత్సహిస్తా, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు : – కలెక్టర్**

జగనన్న ఇళ్ల నిర్మాణంలో అలసత్వం వహించే సిబ్బందిపై



శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. ప్రగతి పై సమీక్షిస్తూ జగనన్న ఇళ్ల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాదని, అటువంటి పథకాల అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని లక్ష్యసాధన పూర్తి చేయాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సహిస్తానని, అదేసమయంలో లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పై చర్యలు తీసుకుంటానన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణంలో అలసత్వం వహించే సిబ్బందికి ఇంక్రిమెంట్ నిలిపివేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఇటీవల చేబ్రోలులో జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడంలో ఉత్తమ సేవలు అందించిన గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి విజయరాజు, డ్వామా పీడీ రాము, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్, సూపెరింటెండెండింగ్ ఇంజనీర్లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నేల వైపు కంకులు..... నింగి వైపు రైతులు

ప్రభాతవార్త... ఏలూరు పశ్చిమ రైతులు అనుకున్నంత అయ్యేటట్టే ఉంది. భయపడినంత జరిగేటట్టు కనబడుతోంది. గత రెండు మూడు రోజులుగా డెల్టాలో వాతావరణం మారిపోయింది .సోమవారం ఈ పరిస్థితి మరింత దిగజారింది. మబ్బులు కమ్ముకుంటున్న తుఫాను మాదిరిగా ఈ దురుగాళ్లు వేస్తున్నాయి. ఇప్పటికే ఎగువ ప్రాంతంలో కోతలు మొదలయ్యాయి. హడావిడిగా ధాన్యపు రాశులను ఒబిడి చేస్తున్నారు. చేతికి వచ్చిన పంట మిల్లు వరకు వెళుతుందో లేదో తెలియని పరిస్థితి. దిగువాయిలో హై టెన్షన్ ఏ నిమిషంలో ఎలా ఉంటుందోనని భయం. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం వాయుగుండం గా మారి తీరం మీదకు దూసుకు వస్తే ముందుగా నష్టపోయేది వరి రైతులే. గత రెండు మూడు నెలలుగా వర్షాలు లేకపోగా చీడ పీడలు పెరిగాయి ఇప్పుడు కోతల దశ పట్టేసరికి రైతుల దశ కూడా బాగున్నట్లు కనబడడం లేదు. ధాన్యం చేతికి వచ్చేవరకు నమ్మకం లేదని రైతులు భయపడుతున్నారు. వాతావరణం ఒక్కసారిగా అలా మారిపోయింది. వాయుగుండం బలపడి భారీ వర్షాలు పడితే రైతులు కోలుకోలేరు. ఇప్పటికే కొన్ని రకాల ధాన్యపు చేలు నేలకోరిగాయి పొట్టి విత్తనాలు మాత్రమే నిడదొక్కుకున్నాయి .పడిన కంకులపై చినుకులు పడితే కర్షకుల కంట కన్నీళ్లు తప్పవు .మబ్బులు ఏం చేస్తాయో గుండం గండం దాటుతుందో లేదో అందరిలోనూ ఇదే ప్రశ్న.... అదే భయం....



# జీవిత బీమా కుటుంబానికి ఉపయోగపడుతుంది. ఎస్బిఐ మేనేజర్ సునీల్.



ఆగిరిపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త.: ఆగిరిపల్లి కి చెందిన గ్రంధి సుబ్రహ్మణ్యం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. చనిపోయిన వ్యక్తి స్థానిక ఎస్బిఐలో జీవనజ్యోతి భీమా యోజన సురక్ష బీమా యోజన పర్సనల్ బీమా యోజన లు చేయటం జరిగింది. సోమవారం బీమా తుమ్ము నాలుగు లక్షల రూపాయలను అతని భార్యకు మేనేజర్ సునీల్ సేల్స్ మేనేజర్ కాట్రగడ్డ రాజేష్ లు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బీమా చేయడం కుటుంబానికి సహాయంగా ఉంటుందని అన్నారు. ఎస్బిఐలో బీమా కూడా తక్కువ ఉంటుందని అన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన నాయకర్

## విశాఖపట్నంలో చేపల బోట్లు దగ్ధం - నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం



ప్రభాతవార్త నరసాపురం : విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్ని ప్రమాదానికి దాదాపు 60 బోట్లకు ప్రమాదం జరిగింది. ఒక్కొక్క బోటు విలువ సుమారుగా 40 నుంచి 50 లక్షలు. దాదాపు 40 కోట్లకు పైగా ఆస్థి నష్టం జరిగింది. మత్స్యకారులు వారి జీవనోపాధి కోల్పోయారు. విషయం తెలుసుకుని తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, పీఏసీ సభ్యులు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ మరియు రాష్ట్ర జనసేన – టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని తెలియజేశారు. ఉపాధి కోల్పోయిన అందరికీ జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## మృతదేహం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి లో

ఆగిరిపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని పోతవరపాడు పంచాయతీ పరిధిలో మేరీ మాత గుడి సమీపంలో ఆదివారం రాత్రి ఒక గుర్తు తెలియని 20 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసుగల మగ వ్యక్తి గాయాలతో రోడ్డుపై పడి చనిపోయి ఉన్నాడు అతని గురించి ఎంక్వయిరీ చేయగా గత మూడు రోజుల నుండి మతిస్థిమితం సరిగా లేక చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతున్నట్లు తగు తిరిగి నిమిత్తం వాతావరణ ఇచ్చిన రిపోర్టుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్ చంటిబాబు తెలిపారు. ఆచూకీ



తెలిసినవారు ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 9 4 4 0 7 9 6 4 4, 08656224233కు సమాచారం తెలియజేయగలరని ఎస్సై తెలిపారు

# ఇప్పుడు ఎప్పుడు మనిషికి మార్గదర్శి పుస్తకమే

## - ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు - విజేతలకు బహుమతులు



ప్రభాతవార్త నరసాపురం : 56వ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా ముగిసాయి. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు సభకు నరసాపురం మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి గ్రంథాలయాలు సందర్శించి పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలన్నారు. నేటి కంప్యూటర్ యుగంలో గ్రంధాలయాలు కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల వలన కలిగే ప్రయోజనాలను గుర్తించాలన్నారు. సెల్ ఫోన్ కంప్యూటర్ వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ అవి గ్రంధాల సాటికి రాలేవన్నారు. ఒక మంచి పుస్తకం ఆ వ్యక్తి జీవితాన్ని మార్చి వేస్తుందన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రేరణను గ్రంధాలు రగిలిస్తాయన్నారు. అలాగే విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మక శక్తికి మరింత





పదునుపెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. అనంతరం వారం రోజులపాటు గ్రంథాలయంలో నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరుణ, గ్రంథాలయ అధికారిని కుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పండా నాగేంద్ర త్రినాథ్, సుధీర్ బాబు, గాడి నెహ్రూ, రెడ్డప్ప ధవేజీ, బాబుశ్రీ, శాస్త్రవేత్త ఆర్ వి సుబ్బారావు, కొప్పర్తి విజయ్ కుమార్ తమ్మిశెట్టి బాబు ఆత్కూరి రమ టీచర్ అనంతలక్ష్మి సూర్యం బాబు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలో లక్ష తమలపాకులతో వార్షిక అర్చన

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో సోమవారం కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా సప్తాహ మహోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి వివిధ పూజలు చేసి, అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. లక్ష తమలపాకులతో వార్షిక అర్చన జరిగింది. ఆలయం వద్ద వివిధ భజన సమాజాల వారిచే నిరంతర నామ సంకీర్తన కార్యక్రమాన్ని జరిపారు. అన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నిత్య హోమ బలిహరణలతో పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల



కొండలరావు తెలిపారు. కాగా, మంగళవారం ఆలయంలో పలుఏ పూజా కార్యక్రమాలు జరగనున్నాయని ఆయన తెలిపారు.

# గ్రంథాలయాలను విద్యార్థులందరూ వినియోగించుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : గ్రంథాలయాలను విద్యార్థులందరూ వినియోగించుకుని విద్యావంతులు కావాలని, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. సోమవారం జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి పాల్గొని మాట్లాడారు. అనంతరం చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, స్థలదాత బుగ్గా హేమతులసీలను సన్మానించారు. సభలో కౌన్సిలర్లు, కంచర్ల గీత, ఎల్.వెంకటేశ్వరరావు, గూడపాటి రాధాకృష్ణ, కోఆప్షన్ కౌన్సిలర్ వెంపా ఐజీ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ భయంతో అన్నదాత ఉక్కిరిబిక్కిరి

చాట్రాయి, నవంబర్ 20, ప్రభాతవార్త : తుఫాన్ ప్రభావంతో మబ్బులు వేస్తుండటంతో అన్నదాతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కోసిన ధాన్యం కళ్ళాల్లో ఉండటంతో అన్నదాతలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చేతికి వచ్చిన పంట చేయి జారిపోతుంది అనే భయాందోళనతో రైతులు పంటలను కాపాడుకునేందుకు అష్ట కష్టాలు పడుతున్నారు. అంతేకాకుండా అందిన కాడికి సొమ్ము చేసుకుందామని ఆలోచనతో దళారీ వ్యాపారులు ధర తగ్గించినా తెగ నమ్ముకునేందుకు సిద్ధమవుతున్నారు. వాతావరణం మారుతుండటంతో దళారీ వ్యాపారులు కూడా రైతులతో చెలగాటమాడుతున్నారు. రోజురోజుకు బస్తాకు 20 రోజుల నుండి 50 రూపాయలు వరకు తగ్గుతుందని చెబుతూ మోసగిస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కట్రాయ్ మండలంలో 12,000 ఎకరాలకు పైగా వరి సాగు చేయగా 50 శాతం కల్లాలలోనే ఉంది. సుమారు 30 శాతం పంట ఎండిపోగా కేవలం 20 శాతం పంట మాత్రమే రైతులు కాటా చేశారు. పంట పండించుకునేందుకు అనేక కష్టాలు పడిన రైతన్న నేడు రక్షించుకుని సొమ్ము చేసుకునేందుకు పడుతున్న అవస్థలు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. ప్రభుత్వం నామ్కేవాస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా తగిన సిబ్బంది గానీ సంచులు గాని ఉన్న దాఖలాలు లేవు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేవలం ప్రకటనలకే సరిపోతుంది అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అధికారులు పాలకులు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించి అన్నదాతలకు ఇబ్బందులు కలగకుండా



## లింగపాలెం గ్రంథాలయంలో 56వ గ్రంథాలయవారోత్సవాలు.



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 20.... 56 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ఈ రోజు లింగాపాలేం శాఖ గ్రంధాలయంలో ఈ కార్యక్రమాలు 14 వ తేదీ నుండి 20 తేదీ వరకు ఘనంగా జరిగినవి. ఈ ఆటల పోటీలలో విజేతలుగా గెలిచిన విద్యార్థి విద్యార్థినులకు. ముఖ్య అతథులుచే బహుమతి ప్రదానం జరిగినది. సొంగ సందీప్ (స్టేట్ లీడ్ క్యాప్ డైరెక్టర్) గ్రామ సర్పంచ్ శ్రీమతి తగరం హేమలత , మహిళా కానిస్టేబుల్ శ్రీమతి సొంగ ప్రనుష ,లింగపాలే0 మండలం పిహెచ్సి డాక్టర్ నవీన్ . పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు ఎన్ .సుజాత, ఝాన్సిగారు, సరస్వతిగారు, టి.ప్రభాకర్ మాస్టర్ స్క్ షేక గౌస్ బష, మరియు పాఠకులు. కోటగిరి మురళి జాన్ , తరుణ్ , టి.సురేంద్ర , శ్రీనివాసు దొరగారు)ఈ కార్యక్రమలు అన్నిటికి రిసోర్స్ పర్సన్ గా వ్యవరించిన వెంకటేశ్వర రెడ్డి జెప.నరేష్, ఎం.తరుణ్, పి దీపిక, గ్రందపాలకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆటల పోటీలల్లో. చదరంగం, క్విజ్, వ్యచరచన, చిత్రలేఖనం, డిబేట్, నీతిపద్యలు, దేశభక్తి గీతాలు పోటీలు నిర్వహించారు.ఈ ఆటల పోటీలలో 70 మంది విద్యార్థి, విద్యార్థినిలు, విజేతలుగా నిలిచారు. %బాజ% హాస్టల్ (బాయ్స్) కూడా విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమనికి చివరిగా వందన సమర్పణ గ్రందపాలకులు. %బాూ%. లతీఫ్ గారిచే ముగిచినది.

## కోలమూరు లో ఏపీకి జగన్ నే మళ్లీ ఎందుకు కావాలి కార్యక్రమం



ఉండి. నవంబర్20. ప్రభాతవార్త :జగన్ పరిపాలనలో నే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైయస్సార్సీపి ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. మండల పరిధిలోని కో లమూరు గ్రామంలో ఏపీకి మళ్లీ జగనే కావాలని కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జగన్ అందించిన సంక్షేమ పథకాలు ఏ ముఖ్యమంత్రి ఇప్పటివరకు అందించలేదని గుర్తు చేశారు. విద్య, వైద్యం, నుంచి గృహ నిర్మాణాల దాకా ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరిందని తెలిపారు. ప్రజారంజక పాలన అందిస్తున్న జగన్ రెడ్డి పై ప్రతిపక్షాలు లేనిపోని కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని విమర్శించారు. ఎవరిని కుట్రలు చేసిన ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని ధీమా వ్యక్త చేశారు. ఈ రాష్ట్రానికి మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే భవిష్యత్తు తరాలకు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రతిపక్షాలు కుర్చీ కోసం గోతుగడ నక్కల కుర్చీ కోసం చూస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల నిరీక్షణ ఏమాత్రం ఫలించదని పేర్కొన్నారు. జనమే జగన్ జగనే జనం పిలుపునిచ్చారు. ప్రజలకు ఎవరిని కుర్చీ మీద కూర్చోబెట్టాలో తెలుసునని తెలిపారు. అనంతరం కోలమూరు మంచినీటి చెరువు వద్ద ఏర్పాటుచేసిన పార్టీ స్థూపాన్ని జెండాని ఆవిష్కరించి జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రణస్థల మహంకాళి కనకదుర్గ ,ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నడుంపల్లి సత్యవతి రామకృష్ణంరాజు, ఎంపీటీసీ అరుణ్ భార్గవి, పంచాయతీ కార్యదర్శి ఎస్. శంకర్ వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాలయాలకు కార్తీక శోభ



**నిడమర్రు, నవంబరు 20, ప్రభాతవార్త :** నిడమర్రు మండలంలోని శివాలయాలకు కార్తీక శోభ వెల్లివిరిసింది. సోమవారం కావడంతో భక్తులు ఉదయం నుంచి శివాలయాలకు చేరుకుని, స్వామివార్లకు అభిషేకాలు, బిల్వార్చనలు జరిపించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పలు శివాలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

## బల్లిపాడు మదన గోపాల స్వామి గ్రంధాలయ వారోత్సవాలు



అత్తిలి – నవంబర్ 20( ప్రభాత వార్త ): బల్లిపాడు మదనగోపాల స్వామి దేవస్థానం కు అనుబంధంగా ఉన్న గ్రంధాలయం లో వారోత్సవాలు ముగింపు కార్యక్రమం చదువరుల సంఘ అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది .దేవస్థానం చైర్మన్ తోట వెంకటేశ్వరరావు నాగేశ్వరరావు మాజీ చైర్మన్ ధనుమూరి తాతాజీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దత్తు తలారి వీరభద్రరావు నాగేశ్వరరావు బాడిగ నాగేశ్వరరావు నాగేశ్వరరావు నాగేశ్వరరావు కార్యదర్శి యర్రంశెట్టి శివన్నారాయణ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు

## ఖాళీ సమయాన్ని విద్యార్థులు గ్రంధాలయాలకు వినియోగించాలి





అత్తిలి – నవంబర్ 20( ప్రభాత వార్త ): విద్యార్థులు ఖాళీ సమయంలో గ్రంథాలయాలను దర్శించటం ద్వారా విజ్ఞాన వంతులు కావాలని అత్తిలి మండల పరిషత్ అధ్యక్షుడు మక్కా సూర్యారావు కోరారు. అత్తిలి శాఖా గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సభకు ఎంపిపి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, టివిలు వంటి వాటిని చూడటం ద్వారా సమయాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. దీనివల్ల కొన్ని చోట్ల పాఠకులు లేక గ్రంధాలయాలు మూత పడుతున్నాయన్నారు. గ్రంథాలయాలలో గల దేశ నాయకులు , వీరుల చరిత్రలు తెలుసుకోవటం ద్వారా దేశం సాధించిన అభివృద్ధిని తెలుసుకోవచ్చన్నారు. స్థానిక గ్రంథాలయ సిబ్బంది గ్రంథాలయాన్ని విద్యార్థులకు చేరువగా తీసుకు వెళ్ళటం పట్ల వారిని అభినందించారు. అంబేత్కర్ , అబ్దుల్ కలాం , స్వామి వివేకానంద వంటి మహనీయులు గ్రంథాలయాలను వినియోగించుకోవటం ద్వారా గొప్పవారు కాగలిగారని బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. విజయలక్ష్మి అన్నారు.అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , రీడర్స్ ఫోరమ్ అధ్యక్షుడు గారపాటి నాగరాజు , రిటైర్డ్ గ్రంథాలయాధికారి గంధం శేషేంద్రరావు, అమర్ ఆర్ట్ అకాడమీ అధినేత అమర్ , ఉపాధ్యాయిని షేక్ అస్మాత్ తునీషా బేగం , గ్రంథాలయాధికారి డి .కృష్ణారావు , హెచ్ వి .రవికిశోర్ బాబు , దానకృష్ణ , మహాలక్ష్మి , పావని , శ్రీదేవి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. గ్రంథాలయాధికారి కృష్ణారావు ను అత్తిలి పోస్ట్ మాస్టర్ సీహెచ్ .వి .సుబ్బారావు సత్కరించారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయకుంటే ఉద్యమిస్తా



చాట్రాయి, నవంబర్20, ప్రభాతవార్త : మెట్ట రైతులకు ఎంతగానో ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయకుంటే ఉద్యమానికి సిద్ధమవుతానని నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య అన్నారు. ఆదివారం చీపురుగూడెం వద్ద చింతలపూడి ఎత్తిపోత పథకం ఫేస్ 2 పనులను ఆయన పరిశీలించారు. మెట్ట ప్రాంతం రైతాంగానికి తాగునీరు అందించే అతి ముఖ్యమైన చింతలపూడి ఎత్తిపోతల పథకంను పాలకులు నిర్లక్ష్యం చేయడంపై అయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూజివీడు వచ్చిన సందర్భంగా చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారని రాబోయే ఎన్నికల్లోపు ఈ పథకాన్ని పూర్తి చేయకుంటే తాను రైతులను కూడగట్టి ఉద్యమానికి సిద్ధమవుతానని పిలుపునిచ్చారు. పథకాన్ని మధ్యలోనే నిలిపివేయటం వల్ల కొట్లాది రూపాయల ప్రభుత్వం ధనం వృధా అవుతుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన ఆరోపించారు. రైతులకు ఉపయోగపడే పథకం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేవలం కక్ష పూర్వకంగానే నిలిపివేసినట్టు తెలుస్తోందని పనులు సత్వరమే ప్రారంభం కావాలని ఆయన డిమాండ్ చేశారు. మెట్ట ప్రాంతం సస్యశ్యామలం కావడానికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం వెంటనే దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. స్వయంగా ముఖ్యమంత్రి నూజివీడులో ఈ పథకం గురించి ప్రస్తావించినందున పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టాలనిఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిలోనూ తాను భాగస్వామ్యుడను అవుతానని దీనిలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోమేకల చందు, కొమ్ము సుజనరావు, చీపురుగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.
పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను. వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## సరమ్మ తల్లి అయ్యప్ప స్వామి స్వాములకుఅన్నసమరాధన



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 20: సర్రమ్మ పేరంటాలు ఆలయం వద్ద అయ్యప్ప, భవానీ మాల దారులకు అన్న సమారాధన సర్రమ్మ తల్లి అయ్యప్ప స్వామి అన్న సమారాధన కమిటీ ఆధ్వర్యంలో మాల దారులకు 41రోజులు పాటు గత 4 సంవత్సరాలుగా ఈ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపారు.

## శ్రీ ఉమా మూలేశ్వర స్వామివారికి లక్ష బిల్వార్చన



వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 20: మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా శ్రీ ఆదర్శ బాల బాలాజీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి గరిక పూజ, ఈశ్వరునికి వివిధ రకముల పళ్ళ రసములతో అభిషేకములు, ఏకాదశ రుద్రాభిషేకము, రుద్ర హెూమము, లక్ష బిల్వార్చన, పార్వతి దేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, సూర్యనమస్కారములు, జ్యోతిర్లింగార్చన ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వినిమయము జరిగినది. కార్యక్రమంలో ఎల్విఎన్ శ్రీనివాసరావు, చెంగల్వల పరదేశి, లొల్ల సతీష్ కుమార్ శర్మ, సూర్య శేఖర్, నుదురుపాటి భానుమూర్తి, గంగాధర శాస్త్రి, రామ శర్మ, దేవస్థాన చైర్మన్ కాయల నాని బాబు, రాయకుదురు గ్రామమునకు సంబంధించిన బ్రాహ్మణ సంఘ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



అత్తిలి – నవంబర్ 20( ప్రభాత వార్త ): కార్తీక మాసం మొదటి సోమవారం కావటంతో అత్తిలి మండలం లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి .అత్తిలి లో గల ఉమా సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని తెల్లవారుజామునుండి భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం లో స్వామివారికి రుద్రాభిషేకం , అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి అర్చించారు. ఐలూరి రాజశేఖర్ శర్మ , సిద్దేశ్వరశర్మ , ఆధ్వర్యంలో అభిషేకాలు జరిగాయి .

## అంతర్జాతీయ శాంతి పోస్టర్ పోటీ




అత్తిలి – నవంబర్ 20( ప్రభాత వార్త ):అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎం ఎం పాఠశాలలో అంతర్జాతీయ శాంతి పోస్టర్ పోటీని నిర్వహించారు. డేర్ టూ డ్రీమ్ అంశం క్రింద పాల్గొన్న పోటీలో మొదటి బహుమతి కె .సాత్విక , ద్వితీయ బహుమతి వి .షణ్ముఖ వల్లి మూడో బహుమతి జి .మనస్విని పొందారు. క్లబ్ ప్రతినిధులు యూవిఎస్ భాస్కరరావు యాతం రాంబాబు వర్ధినీడి శివ ఎం. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నేటి బాలలే రేపటి పౌరులని, నేటి సమాజంలో బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగి ఉండాలని జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అచ్యుత శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక రామచంద్రపురంలోని ఎంపీపీ పాఠశాలలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అచ్యుత శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల కోసం ప్రభుత్వం అనేక చట్టాలను చేసిందని, వాటిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు ఎం.క్రాంతి కుమార్, బి.లతాకుమారి, స్కూలు ప్రధానోపాధ్యాయురాలు వనజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



పెనుమంట్ర, నవంబర్–20, ప్రభాతవార్త: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పెనుమంట్ర మండలం శాఖ రోటరీ క్లబ్ మార్టేరు శాఖ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం మార్టేరు రోటరీ క్లబ్ హాల్ నందు బహుమతి ప్రధానోత్సవం, వారోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. మానవత అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకల లో పలువురు వక్తలు గ్రంథాలయాలు వాటి యొక్క ఉపయోగాలు తెలియజేశారు. గ్రంథాలయ వారోత్సవాలలో వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత పాట లు పోటీ, క్విజ్ పోటీలలో పాల్గొన్న పంచ గ్రామాలకు చెందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థినీ మరియు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, మానవత చైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, మానవతా ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి, మానవత ఈసీ నెంబర్ చర్ల వంశీ రెడ్డి, మార్టేరు సర్పంచ్ శ్రీమతి మట్టా కుమారి రాము, మార్టేరు ఎంపీటీసీ శ్రీమతి కర్రీ అనురాధ జోగి రెడ్డి, వెలగలేరు సొసైటీ చైర్మన్ అల్లం భాస్కర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు చదువల సుబ్రహ్మణ్యం, యోగా మాస్టర్ పడాల రామచంద్రారెడ్డి, సచివాలయ లేడీ కానిస్టేబుల్ శ్రీమతి కాశీ రమణి, గ్రంథాలయ అధికారి పిటి శివకుమార్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడిమెట్ల రామారెడ్డి, మానవతా పూర్వ ప్రెసిడెంట్ కదలి సుబ్రమణ్యం, మానవతా వైస్ ప్రెసిడెంట్ కర్రి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## బాలికల హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : బాలికల హక్కులను, బాధ్యతలను తెలుసుకుని, అన్ని రంగాల్లో మంచి స్థాయిలో ఉండే విధంగా బాలికలు క్రమశిక్షణతో చదువుకోవాలని జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ సీడీపీవో పి.బ్యూలా బాలికలకు సూచించారు. జంగారెడ్డిగూడెంలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ – క్రాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్కూలు ప్రిన్సిపల్ ఎన&.భారతి సహకారంతో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవల ముగింపు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సీడీపీవో బ్యూలా పాల్గొని బాలికలకు పలు సూచనలు చేశారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇనిస్ట్రేషన్ కేర్ ఆర్ రాజేష్ మాట్లాడుతూ బాలికలకు ఎప్పుడైనా, ఎక్కడైనా సమస్య ఎదురైనప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు గాని, 100 పోలీసు వారికి గాని, బాలల రక్షణ అధికారికి గాని తెలియజేసి వారి హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రాప్ కోఆర్డినేటర్ ఎస్.రవిబాబు, స్కూలు ప్రిన్సిపల్ ఎన్.భారతి, వైస్ ప్రిన్సిపల్ టి.అరుణ, డీసీసీ యూనిట్ కౌన్సిలర్ బాలస్వామి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బెయిల్ రావటం పట్ల మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి హర్షం



అత్తిలి – నవంబర్ 20( ప్రభాత వార్త ):హైకోర్టులో చంద్రబాబు నాయుడు కు బెయిల్ రావటం పట్ల తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. అత్తిలి పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆరిమిల్లి పాల్గొన్నారు. హైకోర్టులో చంద్రబాబు నాయుడు కి పూర్తిస్థాయిలో బెయిల్ వచ్చిన సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు వెలిగించి సంబరాలు చేశారు. రాధాకృష్ణ మాట్లాడుతూ అత్తిలి గ్రామంలో 5వ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలిగే ప్రయోజనాలు తెలిపామన్నారు. ప్రతిపక్ష నాయకులు మీద కేసులు పెట్టడం, కక్షపురత రాజకీయాలు చేయడం ఒకటే ప్రభుత్వం పరిపాలన అని అన్నారు. చంద్రబాబు నాయుడు ఏ రోజు తప్పు చేయలేదని, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసి 18 సంవత్సరాల ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. తీర్పు రావడం ఆలస్యమైంది కానీ న్యాయం మాత్రం గెలిచినద గమనించాలన్నారు. న స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రెండు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఈనెల 29 నుంచి ప్రజాక్షేత్రంలోకి వచ్చి పూర్తిస్థాయిలో ప్రజల పక్షాన పోరాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆణాల ఆదినారాయణ, దాసరి నాగరాజు, తమ్మినేడి సత్యనారాయణ, వైట్ల కనకదుర్గ ప్రసాద్, ఆల్తి అజయ్ కుమార్, అల్లూరి రఘురామకృష్ణంరాజు, పెనుమత్స వెంకట కృష్ణంరాజు, నంబూరు చంద్రరాజు, సూర్యరాజు, ఉండ్రు శివ, పిట్టా సతీష్, లింగంపల్లి సత్యనారాయణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో సేవలు సురక్షితం



అత్తిలి – నవంబర్ 20( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తణుకు డిపో నందు నూతనంగా ప్రవేశపెట్టిన కార్గో డోర్ డెలివరీ సర్వీస్ ద్వారా 50 కేజీల బరువు వరకు బుకింగ్ చేసిన డోర్ డెలివరీ పార్సిల్ , కొరియర్లను తణుకు పరిసర ప్రాంత ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తణుకు రూరల్ ఎస్ ఐ. కే.చంద్రశేఖర్ కోరారు. ప్రభుత్వ సంస్థ అయిన ఆర్టీసీ కార్గోలో సరుకు బుక్ చేసుకున్న వారు నిశ్చింతగా ఉండవచ్చని సుశిక్షితులైన సిబ్బంది ఆర్టీసీలో పనిచేస్తున్నారని ఆయన కితాబిచ్చారు . తణుకు బస్ స్టేషన్ ఆవరణ లో డోర్ డెలివరీ మాస ఉత్సవాలు సందర్భంగా 4 వ లక్కి డిప్ డ్రా ఎస్ ఐ చేతుల మీదుగా తీశారు. నరేష్ క్లాత్ షోరూం వారు అందించిన బహుమతులను 3 వ వారం లక్కీ డిప్ విజేతలు దశరధుడు, మున్వర్, వాసు లకు అందజేశారు. తణుకు బస్ డిపో మేనేజర్ ఎస్ గిరిధర్ కుమార్ మాట్లాడుతూ తణుకు బస్ డిపోలో ఉన్న డోర్ డెలివరీ సౌకర్యాన్ని వినియోగించుకున్న వారికి ఐదు వారాలపాటు జరిగే వారోత్సవాలు సందర్భంగా ప్రతి సోమవారం లక్కీ డ్రా తీసి మొదటి మూడు స్థానాలు వచ్చిన వారికి మూడు చీరలు బహుమతులు గా ప్రధానం చేస్తున్నామని అన్నారు. నవంబర్ 27 న జరిగే బంపర్ డ్రా లో 3 పట్టుచీర లను కూడా పొందవచ్చని వీటిని నరేష్ క్లాత్ షోరూమ్ వారు స్పాన్సర్ చేస్తున్నారని తెలియజేశారు. డిపో ఉద్యోగులు కూడా స్వచ్ఛందంగా ఒక్కొక్కరు 4 బుకింగ్స్ చేస్తున్నారని బహుమతులు కూడా గెలుపొందుతున్నారని చెప్పారు. రాష్ట్రం లో డోర్ డెలివరీ బుకింగ్స్ లో తణుకు ప్రధమ స్థానం లో వున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పున్నయ్య, టి .ఐ 2 బికె రావు, సూపరిండెంట్ రమణమూర్తి, గారేజ్ ఇంచార్జి శ్రీను, ఎడిసి రామకృష్ణ, తణుకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్ గ్యారేజ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు. 4 వ వారం డ్రా లో మొదటి బహుమతి . మున్వర్, , రెండవ బహుమతి మీరా మొయిద్దీన్, మూడవ బహుమతి సాయి గెలుపొందారు. వీరికి 27 వ తేది న 5 వ డ్రా సందర్భంగా బహుమతులు అందిస్తామని డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ తెలియచేసారు.

# సజ్జాపురం లో జనంలోకి జనసేన



అత్తిలి – నవంబర్ 20( ప్రభాత వార్త ):జనంలోకి జనసేన జనం కోసం కార్యక్రమన్ని తణుకు జనసేన ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో సజ్జపురం లోని పలు అపార్టుమెంట్ లలో నిర్వహించారు. ఈసందర్భంగా అయనమాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు ప్రజలను కలిసి తెలియచేయటం జరిగిందన్నారు. అపార్మెంట్లో మౌలిక వసతులకు నోచుకోకుండా దూరంగా ఉన్నాయన్నారు. చెత్త మీద పన్ను వేసి, చెత్తపరిపాలనగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాసు, తణుకు మండల అధ్యక్షులు చిక్కల వేణు, ఇరగవరం మండల అధ్యక్షులు ఆకేటి కాశీ,తణుకు యూత్ అధ్యక్షులు గర్రె తులసి,పట్టణ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ, జనసైనికులు, వీరమహిళలు కొమ్మిరెడ్డి సూ ర్యకుమారి, తెలగరెడ్డి లక్ష్మి ,కామవరపు రూప పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చాట్రాయి, నవంబర్ 20, ప్రభాతవార్త : చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తాయని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సకాలంలో పైకం అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కావున రైతులు దళారీల బారిన పడకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని నమ్ముకుని లాభాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివశంకర్, రైతు భరోసా సిబ్బంది, రైతులు గడ్డం నరసింహారెడ్డి, కొరర్రపోలు కృష్ణారెడ్డి, పర్వతాపురం సర్పంచ్ మిద్దె శివాజీ పలువురు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం 1 కోటి 19 లక్షలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ద్వారకాధీశుని ఆలయ హుండి లెక్కింపు సోమవారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు తో హుండీ లె క్కించ గా 14 రోజులకు గాను భక్తులు సమర్పించిన నగదు రూపేణా రూ 1 కోటి 19 లక్షల 48 వేల 451 లు కానుకలు రూపేనా బంగారం 91 గ్రాములు వెండి 3 కేజీల 012 గ్రాములు అలాగే పాతవి 500 నోట్లు(25) 12500,1000నోట్లు (2)2000/- వెరశి 14500/- వేల లభ్యమైనట్లు అలాగే విదేశీ కరెన్సీ కూడా లభ్యమైనట్లు ఆలయ ఈ ఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు.ఈ క్రమంలో ఆలయ ఏఈవో లు సూపర్నెంట్ లు అన్ని విభాగాల సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

## వైకాపా నిస్వార్థ పరిపాలన చూసిన ప్రజలు ఎన్నికల్లో జగన్ ను సీఎంగా చేసేందుకు కృషి చేయాలి : పెదబాబు పిలుపు



ప్రభాతవార్త-ఏలూరు : వైకాపా నిస్వార్థ పరిపాలన చూసిన ప్రజలు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును గమనించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ మద్దతు తెలపాలని ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు అన్నారు. సోమవారం స్థానిక 16వ డివిజన్ లోని అరుంధతి పేట సచివాలయం వద్ద జగనన్న నువ్వే మా నమ్మకం వార్డుకు పోదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగున్నర సంవత్సరాల కాలం అయిందన్నారు. రెండు సంవత్సరాలు కరోనా కారణంగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. అయినప్పటికీ సచివాలయ సిబ్బంది వాలంటీర్ల సహకారంతో ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపకుండా నాలుగున్నర సంవత్సరాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. 16 డివిజన్ లోని రెండు సచివాలయాల పరిధిలో నాలుగున్నర సంవత్సరాలు కాలంలో 30 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేసినట్లు పెదబాబు అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అయినా సంక్షేమ పథకాలు పెద్ద పెద్ద ఆర్భాట ప్రారంభలు చేసి పబ్లిసిటీ వరకే పరిమితమయ్యాయి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన పథకాలన్నీ అమలు చేయడంతో పాటు ప్రజల సమస్యలు అవసరాలు తెలుసుకొని చెప్పని పథకాలు ఎన్నో ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అయినా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల మధ్యకు వెళ్లిందా అని ప్రశ్నించారు. గడప-గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్షజగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నే మా నమ్మకం, వార్డుకు పోదాం ఇలా అనేక కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యలోనే తిరుగుతున్నామన్నారు. మనకోసం ఎంతో కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రిగా మనకి కావలసిన అవసరం ఉందా లేదని ప్రజలను ప్రశ్నించారు. లబ్ధిదారులకు రూ.30 కోట్ల రూపాయలతో అందజేసిన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్లు క్లస్టర్ అధ్యక్షులు,పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, అభిమానులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు 16 డివిజన్ కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల రమేష్, క్లస్టర్ అధ్యక్షులు సుంకర చంద్రశేఖర్, జేసీఎస్ జిల్లా అధ్యక్షులు శివరావు, జేసీఎస్ నియోజవర్గ కన్వీనర్ క్లస్టర్ వన్ అధ్యక్షులు సదానంద, యూత్ అధ్యక్షులు జుజ్జువరపు రమేష్, మహిళా అధ్యక్షులు రాధా, సచివాలయం సిబ్బంది మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డి.పి.టి.ఓ

భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం, తణుకు డిపోల బస్సులకు సంబంధించి ప్రయాణికులకు ఉన్నటువంటి ఎటువంటి సమస్యల గురించైనా ఏ.పి.ఎస్.ఆర్.టి సి.ప.గో జిల్లా ఇన్ చార్జి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్ వి ఆర్ వరప్రసాద్ బుధవారం 22వ తేదీన ఉదయం 12గంటల నుంచి 1.00గంట వరకు డయల్ యువర్ డి.పి.టి ఒ కార్యక్రమం లో మీ సమస్యలను విని పరిష్కారిస్తారు .ప్రయాణికులు 9959225479.నెంబర్ కి ఫోన్ చేసి మీ సమస్యలను తెలియజేయ వచ్చును .

## రూరల్ టూరిజంలో దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త : పశ్చిమ గోదావరి పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపికకుగానూ 2024 ఏడాదికి పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈమేరకు జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎండీ.హెచ్.మెహరాజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ పర్యాటకం. బాధ్యాతాయుత పర్యాటకం, వారసత్వ పర్యాటకం, కళాఖండాలు, శక్తివంతమైన గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, వెల్ నెస్ రంగాలకు సంబంధించిన వారు దరఖాస్తులకు అర్హులుగా పేర్కొన్నారు. వీరు తమ దరఖాస్తులను www.rural.tourism.gov.in వెబ్ సైట్లో ఆన్ లైన్ పద్ధతిలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. బెస్ట్ రూరల్ టూరిజం విలేజెస్ గా ఎంపికైన గ్రామాలకు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పురస్కారాలు అందజేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని వివరాలకు 98499 09082, 63099 42024 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## సత్యం గెలుస్తుంది

### - తోట సీతారామలక్ష్మి.



భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త :తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడునకు స్కిల్ స్కాం కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో తోట సీతారామలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులతో మాట్లాడుతూ స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు నాయుడును 50 రోజులకు పైగా జైలులో పెట్టి ఏ ఒక్క ఆధారం కోర్టు ముందు ఉంచలేకపోయినా తప్పుడు కుట్రలు న్యాయం ముందు బద్దలయ్యాని ఎప్పటికైనా సత్యం గెలుస్తుంది అన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నీతి నిజాయితీ వ్యక్తిత్వం మరోసారి సమ్మునతంగా తలెత్తుకొని నిలబడిందని ఉన్నత న్యాయస్థానం చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడం ఆనందదాయకమన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు టిడిపి నాయకులు చల్లబోయిన గోవింద్ కొంద్రు శ్రీనివాస్ పడమట సోమేశ్వరరావు బొక్క శ్రీనివాస్ నేదునూరి గంగాధర్ తిలక్ దొంగ వెంకటేశ్వరరావు పాలా వెంకటరామకృష్ణ విజ్జురోతు రాఘువులు విజ్జురోతు త్రిమూర్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు



వీరవాసరం, ప్రభాతవార్త ,నవంబర్ 20: స్థానిక బోను పవిడయ్య శాఖా గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వీరవాసరం మండల పరిషత్ అధ్యక్షురాలు వీరవల్లి దుర్గాభవాని, వీరవాసం గ్రామ సర్పంచి చికిలే మంగతాయారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిరోజు కొంత సమయము పుస్తక పఠనం చేయాలని, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న నీతి కథలను చదివి నైతిక విలువలు పెంచుకోవాలని అన్నారు. సర్పంచ్ చికిలే మంగతాయారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, ఎందరో గ్రామస్తులు స్థానిక గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి వివిధ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారని తెలియజేశారు.గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు బత్తుల హనుమంతరావు, స్థానిక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పంపన సాయిబాబా, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, నేలపాటి ప్రసాద్ బాబు, విన్నకోట భారతీ లక్ష్మీదేవి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి



పెనుమంట్ర, నవంబర్-20, ప్రభాతవార్త: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి కానూరి తులసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కంటే రూ.1000/- అదనంగా ఇస్తానన్న ముఖ్యమంత్రి జగన్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహారదీక్షలో ఆచంట మండల కార్యదర్శి కె విజయలక్ష్మి, కొడమంచిలి సెక్టార్ లీడర్ కె మంజురాణి , ఆచంట సెక్టార్ లీడర్ జి శ్రీదేవి , వల్లూరు సెక్టార్ లీడర్ కే కమల, పెనుగొండ సెక్టార్ లీడర్ వివివి నాగలక్ష్మి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కే దుర్గ, ఆలమూరు సెక్టార్ లీడర్ మౌనిక, మార్టేరు సెక్టార్ లీడర్ వి సరస్వతి, పెనుమంట్ర సెక్టార్ లీడర్ కె సాయి మహాలక్ష్మి లకు ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్, సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, ఆచంట సిఐటియు మండల కార్యదర్శి ఆంజనేయులు , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ లు సంఘీభావం తెలిపారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: సిఐటియు డిమాండ్



**ప్రభాతవార్త-ఏలూరు :** మునిసిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏ.జానుబాబు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ ఆఫీసుల వద్ద జరుగుతున్న నిరసనల కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఏలూరు మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జానుబాబు మాట్లాడారు. గత ఎన్నికల ముందు శాసనసభలో సంకల్పయాత్రలో నిండు సభలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని వారిని పర్మినెంట్ చేస్తానని చెప్పి నాలుగున్నర ఏళ్లు గడుస్తున్న హామీని నెరవేర్చలేదని, మాట తప్పను మడమ తిప్పను అని చెప్పే జగన్మోహన్ రెడ్డి ఇంతవరకు హామీని నెరవేర్చకపోవడాన్ని ఏమనాలని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో బ్రతుకుతున్న కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకోవాలని, లేని పక్షంలో రేపటినుండి అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు వంటవార్పు కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం స్పందించాలని లేకుంటే భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్త సమ్మెకు దిగుతామని దీనికి బాధ్యత వహించాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ ఏలూరు నగర కార్యదర్శి జే గోపి మాట్లాడుతూ గడపగడపకు అంటూ ఎలా వస్తారని రాష్ట్రంలో 40 వేల మంది మున్సిపల్ కార్మికుల, వారి కుటుంబాల ఓట్లు మీకు అవసరం లేదా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.రమేష్, బి.వెంకటేశ్వరరావు, లావేటి కృష్ణ, టీ.జార్జి, నాగమణి, లావేటి దుర్గారత్నం, లావేటి సీత, కే కోటమ్మ, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో స్పందన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో కుంభా అద్దయ్య స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్లోని జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి తదితర మండలాల నుంచి 22 మంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. డీఎల్పీవో ఎం.రాజుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చట్టప్రకారం ఎఫ్ఎంబీ సర్వే చేయాలి

### స్పందనలో బాధితరైతుల పిర్యాదు



భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త : డ్రోన్ సర్వేలో ఆక్రమించిన వారికే హక్కు కల్పించడం భూ యజమానికి అన్యాయం చేయడమేనని పెనుగొండ మండలం మునమర్రు రైతులు ఆసు వెంకటేశ్వరరావు, జక్కా సత్యనారాయణ, పలువురు రైతులు ఆవేదనతో స్పందనలో పిర్యాదు చేశారు. డ్రోన్ సర్వేలో ఉన్న గట్లు మధ్య విస్తీర్ణానికి హక్కు ఇస్తామనడం ఆక్రమించిన వారికి హక్కు కల్పించడం అని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రెవెన్యూ రికార్డులు ఎఫ్ఎంబీ ప్రకారం సర్వే చేయించి రాళ్ళు నిర్ణయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులందరికీ అందాలి:కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక చతుర్వేది



కాళ్ల నవంబర్20, (ప్రభాతవార్త) : మహిళలు, విద్యార్థులు వికిసిత్ భారత్ సంకల్ప యాత్రలో పథకాల ప్రచారానికి ప్రాతినిధ్యం వహించాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక చతుర్వేది అన్నారు. మండలంలోని జక్కరం సచివాలయం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, డంపింగ్ యార్డులను ఆయన పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకున్నారా అని ప్రశ్నించారు. అర్హులు ఉంటే పథకాలకు దరఖాస్తు పెట్టుకోవాలని మంజూరుకు అన్ని చర్యలు తీసుకుంటామని అక్కడ ఉన్న వారికి ఆయన బరోసా నిచ్చారు. కేంద్ర పథకాలు పొందిన లబ్ధి దారులు ప్రజాభిప్రాయం, సక్సెస్ స్టోరీ తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం జక్కరం సచివాలయంలో భారత్ సంకల్ప మొబైల్ వ్యాన్ యాత్రలో ముందస్తు ప్రణాళికపై సంభందిత అధికారులతో కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక చతుర్వేది సమీక్షించారు. ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతంహాలోని ప్రతి లబ్ధిదారునికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలని, ఈ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారుల వివరాలు, ఇంకా మిగిలి ఉన్న అర్హులు జాబితాలు, వారి వద్ద నుండి అందిన గ్రీవెన్స్ తదితర వివరాల సమాచారాన్ని సమర్పించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి జి.వి.కె. మల్లిఖార్జున రావు మాట్లాడుతూ విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడం పట్ల హర్షం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : స్కిల్ స్కామ్ కేసులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడం పట్ల టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు హర్షం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే క్వాష్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## గుంతల ఆంధ్రకు దారేది?



భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త : భీమవరం మండలం జనసేన తెలుగుదేశం పార్టీల సారథ్యం లో గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది కార్యక్రమం భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామం లో రోడ్ల యొక్క దుస్థితి గురించి నిరసన కార్యక్రమం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్ల మరమత్తులు చేయాలన్నారు. కార్యక్రమం లో జిల్లా సెక్రెటరీ చెనమల్ల చంద్ర శేఖర్,మండల సెక్రెటరీ కత్తుల నీలేంద్ర,బండి రమేష్ కుమార్,టీడీపీ నాయకులు, పిళ్ళా సాయి బాబు, చీడే కృష్ణ, కొయ్యలగడ్డ చింతా రావు, జనసేన నాయకులు కొట్టుసురేష్,పళ్ళబోతు శ్రీను,పోకల కిషోర్ ఇతర టీడీపీ జన సేన నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల నిరసన

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఎన్నికలకు ముందు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చి నాలుగున్నరేళ్ళు గడుస్తున్నా నేటికి అమలు కాలేదని సీఐటీయు నాయకులు విమర్శించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల పట్టణాధ్యక్షుడు బి.బాలరాజు, సంఘ కార్యదర్శి కొత్తూరు లక్ష్మణ్, గున్నే వెంకటేష్, ఉష, ఇంగుర్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి నగర పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



తుత్తలపూడి వికాసాంద్రనవంబర్ 20.....లపూడి నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఈరోజు నగర పంచాయతీ కార్మికులు మరియు మెప్మా ఆర్పీలు సిఐటియు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. చింతలపూడి నగర పంచాయతీగా మారి మూడు సంవత్సరాలు అవుతున్న నేటికీ కార్మికులకు చెల్లించవలసినటువంటి జీతాల ఏరియర్స్ , హెల్త్ అలవెన్స్ బకాయిలు కోట్లాది రూపాయలు వెంటనే చెల్లించాలని, మెప్మా ఆర్పీలను వెలుగు కార్యాలయం నుండి నగర పంచాయతీకి బదిలీ చేసి పది నెలలు కావస్తున్నా జీతాలు చెల్లించడం లేదని నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నగర పంచాయతీ కార్మికులకు చింతలపూడి మున్సిపాలిటీ బకాయిపడ్డ కోట్లాది రూపాయల జీతాల ఎరియర్స్, హెల్త్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని ఇప్పటికే కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ప్రతి కార్మికులకు రావాల్సిన లక్షలాది రూపాయల బకాయిలు రెండు సంవత్సరముల పై పడుతున్న ఇవ్వకపోవడం నోరులేని కార్మిక వర్గం ఎడల ప్రభుత్వం, చింతలపూడి నగర పంచాయతీ నిర్లక్ష్యమే కారణమని ఏలూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బి. సోమయ్య అన్నారు. కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించకపోతే దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడతామని సమ్మె చేయటానికి కూడా వెనకాడబోమని అన్నారు. మెప్మా ఆర్ .పి ల సంఘం జిల్లా నాయకురాలు %౦ಎ% .సుభాషిని మాట్లాడుతూ చింతలపూడి నగర పంచాయతీ మెప్మా ఆర్పీలను ఆన్లైన్ చేయకుండా, జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎప్పటికీ ఎనిమిది నెలల బకాయి వేతనాలు చెల్లించవలసి ఉందని వెంటనే సమస్య పరిష్కారానికి చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ పోనుకోవాలని బకాయి పడిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు నత్తా వెంకటేశ్వర్ రావ్ , కార్మికులు నాగరాజు, విజయరాజు, సత్యనారాయణ, మెప్మా కార్మికులు కృష్ణవేణి, ఝాన్సీ, కుమారి, రాజ్యలక్ష్మి, నాగరత్నం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వికిసిత్ భారత్ సంకల్ప యాత్రలో అర్హులందరు లబ్ది పొందాలి

### - ప్రియంక్ చతుర్వేది



భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త : వికిసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా చివరి లబ్ధిదారుని వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది కోరారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వికిసిత్ భారత్ సంకల్ప యాత్రకు చేపట్టిన ముందస్తు ప్రణాళికపై కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేదికి వివరించి, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. తొలుత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో తీసుకొన్న చర్యలపై జిల్లా పంచాయతీ అధికారి వివరించారు.ఈ సందర్భంగా కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్ట చివరి లబ్ధిదారుని వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేల ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. తొలుత జిల్లాలోని వివిధ శాఖలలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల శాఖల వారీగా ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారుల వివరాలు, ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారులు, వారి వద్ద నుండి అందిన గ్రీవెన్స్ తదితర వివరాల సమాచారాన్ని క్రోడీకరించి సమర్పించాలన్నారు. మొబైల్ వ్యాన్ యాత్ర కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు భాగస్వామ్యం చాలా కీలకమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలను సమీకరించడం, చైతన్య పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వమిత్వ సర్వే పై ఆరా తీశారు. పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్పిజి కనెక్షన్లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య మొదలైన ప్రాథమిక సౌకర్యాలు, తదితరాలను అందించడమే ప్రధాన లక్ష్యం అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించదానికి ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మొబైల్ వ్యాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడంతోపాటు, పథకాల ప్రయోజనాలను వివరించడం, పథకాల పొందిన వారి వద్ద నుండి అభిప్రాయాన్ని సేకరించడం, ఇంకా పథకాలు పొందని వారిని గుర్తించి వారి అర్హత మేరకు ప్రయోజనాన్ని కల్పించేందుకు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, నరసాపురం ఆర్డీవో యం. అచ్యుత్ అంబరీష్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి కేసిహెచ్ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి మహేశ్వర రావు, జిల్లా పరిశ్రమలు అధికారి యు ఆది శేషు, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి డా.ఆర్పీ ఆనంద్ కుమార్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు ప్రసాదు, విద్యుత్ శాఖ ఇ ఇ ఫీర్ అహ్మద్ ఖాన్, డ్వామా పిడి యస్టివి రాజేశ్వర రావు, డియర్డిఏ యంయస్ యస్ వేణు గోపాల్, డియస్ వో యన్ సరోజ, ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఏ వీరాస్వామి, జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాదు, పురపాలక సంఘం కమిషనరు యం శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## ఐటి ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు!



భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కన్నా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇంగ్లీష్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కలిదిండి నీలిమ తన పి హెచ్ డి పరిశోధనలలో వెల్లడించారు. డాక్టర్ నీలిమ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి " ఆర్గనైజేషనల్ స్ట్రెస్ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఎంప్లాయిస్ పెర్ఫార్మెన్స్ ( ఈ స్టడీ విత్ రిఫరెన్స్ టు సెలెక్ట్ ఐటీ కంపెనీస్ ఆఫ్ (గ్రేటర్ హైదరాబాద్) అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకు పి హెచ్ డీ ప్రధానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణ రాజు చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ యాజమాన్యం తరపున డాక్టర్ నీలిమ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలిమ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ రీచర్చ డైరెక్టర్ రిటైర్డ్ ప్రొఫెసర్ సంధ్యా శ్రీదేవి, ఆంధ్ర యూనివర్సిటీ జాయింట్ రీచర్చ్ డైరెక్టర్ డాక్టర్ రమణ మూర్తి ల పర్యవేక్షణలో తాను పరిశోధన చేసినట్లు చెప్పారు. ప్రధానంగా తన పరిశోధనలు హైదరాబాద్కు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగులను ప్రామాణికంగా తీసుకొని పరిశోధన జరిపినట్లు వెల్లడించారు సాఫ్ట్వేర్ ఉద్యోగులపై యాజమాన్యం ఒత్తిడి కూడా అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. ఫలితంగా కుటుంబ బాంధవ్యాలకు కూడా ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారని పరిశోధనలో తేలింది అన్నారు. దీనికి ప్రధానంగా మానసిక ఒత్తిడిని తగ్గించుకునే విధంగా మెడిటేషన్ వంటివి చేస్తే బాగుంటుందని తన పరిశోధనల ముగింపులో ఆమె చూసిన చేశారు. సమాజానికి ఉపయోగపడే మంచి పరిశోధన చేసిన డాక్టర్ నీలిమ ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మి, మ్యాథమెటిక్స్ అండ్ హ్యుమానిటీస్ హెడ్ డాక్టర్ డి వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అడవికొలనులో గడప గడపకు మన ప్రభుత్వం

నిడమర్రు, నవంబరు 20, ప్రభాతవార్త : నిడమర్రు మండలం అడవికొలను సచివాలయం-2 పరిధిలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు బువ్వనపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు హాజరుకావాలని కోరారు.

# ఉపాధి కోర్సుల్లో మహిళలకు శిక్షణ



**పేద, మధ్యతరగతి మహిళలు సొంతంగా ఎదగాలనే ఆశ ఆమెది. తొమ్మిదేళ్ల వయసులోనే తల్లి పడిన ఇబ్బందుల్ని చూసింది. ఆ కష్టం ఇంకెవరికి రాకూడదనే లక్ష్యంతో స్వయం ఉపాధి కోర్సుల్లో మహిళలకు శిక్షణనిస్తోంది రాజమేంద్రవరానికి చెందిన లద్దిక నాగవరలక్ష్మి..**

పుట్టింట్లో నాన్న.. అత్తారింట్లో భర్త ఆడాళ్లకి అన్నీ సమకూర్చి ఊరుకుంటారు. ఆ ఇద్దరి తోడూ లేనివారి సంగతేంటి? అప్పుడేం చేయాలో దిక్కుతోచక సతమతమవుతారు. ఆ స్థితి ఎవరికీ రావొద్దనే నా తాపత్రయం. ఈ ఆలోచనకు కారణం అమ్మే! పుట్టింట్లో గారాబంగా పెరిగింది. నాన్నా ఏ కష్టం తెలియనీయలేదు. నాకు తొమ్మిదేళ్లన్నప్పుడు ఆయన చనిపోయారు. ఇకప్పుడు మొదలయ్యాయి అమ్మకి కష్టాలు. నలుగురం పిల్లలం. నాన్న రైల్వే ఉద్యోగం అమ్మకొచ్చింది. పోనీలే తన కాళ్లమీద తను నిలబడుతోంది అనుకోలేదెవరు. ఆలస్యంగా ఇంటికొస్తోందంటూ నానా మాటలనేవారు. తట్టుకోలేక టైలరింగ్ నేర్చుకొని, ఇంటి వద్దే ఆదాయం పొందుదామనుకున్నా. నేర్చుకోవడానికి సమయమేది?కట్టిన ఫీజు వృథా కాకూడదని నాకు చేర్పించింది. నాకు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మీద మక్కువ అప్పుడే కలిగింది. సెలవులు దొరికిన ప్రతిసారీ ఏదో ఒక చేతివృత్తిని నేర్చుకునేదాన్ని. ఇంటరయ్యాక హైదరాబాద్‌లోని ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులో చేరా. అక్కడ కుట్లు, అల్లికలు, గ్లాస్ పెయింటింగ్, ప్రింటింగ్, మగ్గం వర్క్ జనపనారతో బ్యాగులు కుట్టడం లాంటి 25 రకాల అంశాల్లో నైపుణ్యం సంపాదించా. ప్రతి మహిళా ఏదైనా చేతివృత్తి నేర్చుకుంటే మేలు. అప్పుడే అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు అనిపించింది. అందుకే నేను నేర్చుకున్న విద్యను నలుగురికీ నేర్పాలనుకున్నా. నామమాత్రపు ఫీజుతో లక్కీ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రారంభించాను ప్రభుత్వ పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా చేరి పదేళ్లుగా పిల్లలకు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణనిస్తున్నా. ఎక్కడ ఎగ్జిబిషన్లు జరిగినా పాల్గొని, చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలనే సందేశాన్ని ప్రచారం చేస్తుంటా. నా దగ్గరకు వచ్చిన విద్యార్థులకు నేర్పించడమే కాదు వ్యాపారాలు పెట్టుకోవడానికి వీలుగా ప్రభుత్వం అందించే పథకాలు, వాళ్లకు కావాల్సిన సరకులు ఎక్కడ, ఎలా లభిస్తాయి? పెట్టుబడి ఆదాయ మార్గాలు వంటివన్నీ వివరిస్తా. వేలమందికి నేర్పా, 2 వేలమంది సొంత వ్యాపారాలు పెట్టుకొనేలా చేశా. కొందరు క్రాఫ్ట్ టీచర్లుగానూ మారారు. ఆన్‌లైన్ లోనూ శిక్షణిస్తున్నా. ఈ క్రమంలో 'నీకెందుకు ఇవన్నీ.. పెళ్లిచేసుకోక! నువ్వూ మీ అమ్మలాగే ఒంటరిగా మిగిలిపోతావ్ అంటూ హేళన చేసేవారు. నేను మాత్రం పట్టించుకోకుండా సాగుతున్నా ప్రస్తుతం ఓ ఫ్యాషన్ సంస్థను ప్రారంభించి నేరుగా మహిళలకు ఉపాధి కల్పించే పనిలో ఉన్నా. ❑

# పిల్లలెందుకు పడుకోవట్లేదో తెలుసా !



**ఆధునికీకరణ జీవనశైలిలో మార్పులెన్నో తెచ్చింది. వాటిల్లో పొద్దుపోయే వరకూ మెలకువగా ఉండటం ఒకటి. కారణాలేవైనా దీర్ఘకాలంలో ఈ అలవాటు నిద్రలేమి సమస్యకు దారితీస్తుంది అంటున్నాయి అధ్యయనాలు.**

ఈ ప్రభావం పెద్దలకంటే ఎదిగే పిల్లలపై ఎక్కువగా కనిపిస్తోందని చెబుతున్నారు నిపుణులు. దీన్ని అధిగమించేందుకు కొన్ని సూచనలూ చేస్తున్నారు.

❖ పెద్దలుగా మీ పనివేళలు..ఆలస్యంగా నిద్రించడానికీ, తెల్లవార్లూ మెలకువగా ఉండటానికీ కారణాలు కావొచ్చు. కానీ, దాని ప్రభావం పడనీయకూడదు. ఇల్లంతా వెలగే లైట్ల నుంచి పడే వెలుతురు, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ తెరల కాంతి కంటిమీదకు కునుకు రానీయవు. పడకగదికి దూరంగా వీరు పనిచేసుకేనేందుకు ప్రత్యేకంగా ఓ స్థానం ఏర్పాటు చేసుకోండి. ఫోన్లూ, ల్యాప్‌టాప్‌లూ అన్నీ అక్కడే పెట్టుకుని చేసుకోండి. అప్పుడే పిల్లల దృష్టి అటుమరలకుండా ఉంటుంది. హాయిగా నిద్రపోగలరు. లేదంటే ఊబకాయం, అలసట, కుంగుబాటు ఇబ్బంది పెడతాయి.

❖ పిల్లలు చూస్తే నిద్రపోతారులే అని వారి చేతికి మొబైల్స్ ఇస్తున్నారా? ఇది వారి కంటి ఆరోగ్యాన్ని దెబ్బ తీయొచ్చు. కళ్లు పొడిబారడం, నీళ్లు కారడం వంటి సమస్యలతో పాటు నిద్రలేమికీ కారణం అవుతాయి. పడుకోవడానికి రెండు మూడు గంటల ముందు నుంచే ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కి దూరంగా ఉంచండి. లేదంటే ఆలస్యంగా నిద్రించి స్కూలు సమయానికి లేవడం వల్ల వారిలోసత్తువ ఉండదు. చదువులపై ధ్యాసఏర్పడదు.

❖ ప్రతి తల్లీ తన పిల్లలకు కడుపు నిండా భోజనం పెట్టాలనుకుంటుంది. అలాగని మితిమీరి తినిపించి వెంటనే నిద్రపుచ్చాలనుకుంటే మాత్రం సమస్యే అది జీర్ణ కాక కలత నిద్రతో బాధపడాలి. అందుకే, సాయంత్రం పూట అరగంట ఆటలు, ఆపై మితంగా భోజనం తిన్నాక ఓ గంటాగి మంచమెక్కితే హాయిగా నిద్రపోగలరు. ❑

# కళ్లకు రిలీఫ్ ఐ మసాజర్ !

మారిన లైఫ్ స్టయిల్ వల్ల మన బాడీలో బాగా స్ట్రెయిన్ అవుతున్నవ కళ్లే ! కంప్యూటర్, సెల్‌ఫోన్.. కళ్లకు క్షణం తీరికనివ్వడం లేదు. దాంతో ఆ అలసట అందాన్ని ఎఫెక్ట్ చేస్తోంది. దానికి చక్కటి రిలీఫే ఐ మసాజర్, చిత్రంలోని ఈ హీటింగ్ ఫటీగ్ థెరపీ వెల్‌నెస్ డివైసప .. కళ్ల భారాన్ని ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇందులో హై, మీడియం, లో అనే త్రీ మోడ్స్ ఉంటాయి. 'లో' ఆప్షన్‌కి 36 డిగ్రీల సెల్సియస్ (97 డిగ్రీ ఫారెన్ హీట్) ప్రభావం ఉంటే.. 'మీడియం' ఆప్షన్‌కి 39 డిగ్రీల సెల్సియస్ (102 డిగ్రీ ఫారెన్ హీట్) ప్రభావం ఉంటుంది. ఇక 'హై' ఆప్షన్‌లో 42 డిగ్రీల సెల్సియస్ (108 డిగ్రీల ఫారెన్ హీట్) టెంపరేచర్ ఉత్పత్తి అవుతుంది. ఈ డివైస్ చేతిలో ఇమిడిపోయేంత చిన్నగా.. కళ్లకు అమరేంత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది వేడెక్కడానికి 10 సెకన్ల సమయం పడుతుంది. అలాగే దీనికి చార్జింగ్ పెట్టుకోవడానికి ప్రత్యేకమైన ప్యాడ్ లభిస్తుంది. దాంతో ఈ మసాజర్‌ని వైర్‌లెస్ వినియోగించుకోవచ్చు. ఇది ఒత్తిడిని తగ్గించడంతోపాటు అలసటను దూరం చేస్తుంఇ. కళ్లచుట్టూ మచ్చలు, ముడతలు ఏర్పడి, కళాహీనంగా మారకుండా సంరక్షిస్తుంది. అలాగే సరికొత్త ఉత్తేజాన్ని ఇచ్చి రిలాక్స్ చేస్తుంది. ఈ పోర్టబుల్ ఐ మసాజర్‌ని ప్రతిరోజూ వినియోగించుకోవచ్చు. ❑



# పాస్తా మసాలా టేస్టీగా..

◗ ముందుగా పాస్తాను ఉడికించాలి. అందులో చెంచాడు నూనె వేస్తే అతుక్కోకుండా ఉంటాయి. ◗ ఇందుకోసం మార్కెట్లో దొరికే ఏ రకం పాస్తానైనా వాడుకోవచ్చు. ◗ మాక్రోనీ తీసుకుని 80% మాత్రమే ఉడికించి చల్లార్చుకోండి. మిగిలిన 20% మసాలాతో పాటు ఉడుకుతుంది.

◗ కాప్సికం, స్వీట్ కార్న్, మష్రూమ్స్, ఇలా మీకు నచ్చిన ఏరంగు కూరగాయలైనా వాడుకోవచ్చు. పనీర్ కూడా వేసుకోవచ్చు. తాజాగా ఉన్న పచ్చి బఠాణీలు వాడినట్లయితే ఉల్లిపాయ మగ్గాక వేయాలి.

◗ సాస్ లేకుండా రుచిగా చేసుకోవచ్చు. టొమాటోలు వాడితే గనుక.. టొమాటో సాస్ వేయనవసరం లేదు. ◗ టొమాటోలు అందుబాటులో లేకుంటే టొమాటో కెచప్,



పిజ్జా సాస్,చిల్లీ ఫ్లేక్స్ ఉపయోగించవచ్చు.

◗ పాస్తా రుచి పెంచేది చీజ్. కనుక మొత్తం ఉడికించనుకున్నాక.. చీజ్ తురుము వేయాలి.

◗ పాస్తాను దించే ముందు కొద్దిగా నిమ్మరసం, కాస్త కొత్తిమీర తరుగు వేస్తే సరిపోతుంది. పాస్తా చల్లబడితే రుచి తగ్గపోతుంది. అందుకే వేడిగా ఉన్నప్పుడే వడ్డించుకుని తినాలి. ❑

# హృదయాంతరాళము

**వేదము 'సత్యం వద, ధర్మం చర' అని** ప్రబోధిస్తున్నది. సత్యాన్ని పలకాలి. ధర్మాన్ని ఆచరించాలి. అప్పుడు సర్వమూ మనకు సహాయంగానే వుంటుంది. ప్రకృతి కూడా మనకు అండగా నిలుస్తుంది. మన వెంటనే ఉంటుంది. మనకు సర్వమూ సహకరించేందుకు సిద్ధంగా వుంటాయి. ధర్మ స్వరూపుడైనా ఆ శ్రీరామచంద్రమూర్తికి సీతాన్వేణలో మర్కటాలు సాయం చేసాయి. ఉడుతలు సాయం చేశాయి. చివరకు రాళ్ల కూడా సహకరించాయి. మనం ధర్మాన్ని అనుసరించితే ప్రపంచమంతా మనకు మిత్రులైపోయి సాయం చేయడానికి అవకాశం వుంటుంది. కావున ధర్మాన్ని అనుసరించటంలో ఎలాంటి సందేహానికీ మనం చోటివ్వరాదు. సత్యం అనే పునాదిపైనే ధర్మం అనే భవనం నిలుస్తుంది. భవనం కనిపిస్తుంది కానీ పునాది కనిపించదు. అంత పెద్ద అందమైన భవనానికి కనిపించని పునాదులే ఆధారమని ఎవరైనా అంగీకరించక తప్పదు అదే రీతిగా ఈ కనిపించే ప్రకృతికి కనిపించని పరతత్త్వమే పునాది అని చెప్పక తప్పదు.

**సత్యాన్నాస్తి పరో ధర్మః**

ఈ విశ్వంలో గ్రహాలు ఏ కాలంలో సృష్టింపబడ్డాయో! ఈ నాటివరకూ గ్రహాలు తిరుగుతున్నా యంటే, వీటిని సృష్టించిన వాడు ఎవరు? వీటిని సృష్టించిన వాడు ఎవడు? ఈనాడు మానవుడు చంద్రమండలానికి వెళ్తున్నాడు. లక్షల మైళ్ల అంతరిక్షయానం చేస్తున్నాడు. కానీ అర ఇంచైనా హృదయాంతరాళమునకు చేరుకోలేకపోతున్నారు. ఎన్ని లక్షలమైళ్ల ప్రయాణంచేస్తే మాత్రం ఏమి ప్రయోజనం? తన హృదయాన్నే తాను చేరుకోలేకపోతే. హృదయమును ఎల్లప్పుడూ పరిశుద్ధంగా ఉంచుకోగలగాలి. అప్పుడే తాను చేసే తపాలూ, జపాలూ, ధ్యానాలూ సఫలమవుతాయి.

ఆధ్యాత్మికం

**డా. పులివర్తి కృష్ణ మూర్తి**

# నిమ్మరసం ఉదయాన్నే తాగితే..

నిమ్మరసం ఉదయాన్నే తాగితే అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. నిమ్మరసానికి సంబంధించిన అనేక విశేషాలు తెలుసుకుందాం..

**ఏ సమయంలో తాగితే మంచిది ?**

ఉదయాన్నే లేచిన వెంటనే ఖాళీ కడుపుతో నిమ్మరసాన్ని తాగటం మంచిది. దీని వల్ల మన మెటాబాలిజం పెరుగుతుంది. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. అయితే నిమ్మరసం తాగిన తర్వాత మంచినీటితో నోటి శుభ్రపరుచుకోవటం మంచిది. లేకపోతే పళ్ల మీద ఉండే ఎనామిల్‌పై నిమ్మరసం ప్రభావం చూపించే అవకాశం ఉంది.దీని వల్ల పళ్లు పాడైపోతాయి.

**గోరు వెచ్చని నీళ్లా? చల్లటి నీళ్లా ?**

వాతావరణం ఆధారంగా.. ఆరోగ్యపరిస్థితి ఆధారంగా ఎంపిక చేసుకోవాలి. గోరువెచ్చని నీళ్లు



జీర్ణశక్తిని పెంచుతాయి. జలుబు, దగ్గు వంటివాటికి వ్యతిరేకంగా పనిచేస్తాయి. వేసవి కాలంలో చల్లటి నీళ్లలో నిమ్మరసాన్ని కలుపుకొని తాగితే బావుంటుంది.

**... ప్రయోజనాలివే...**

- నిమ్మరసం కలిపిన నీళ్లు తాగితే దాహం తీరుతుంది. జీర్ణశక్తి పెంపొందుతుంది.
- నిమ్మరసంలోని విటమిన్ సి వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చిన్న చిన్న గాయాలు త్వరగా మానిపోతాయి.
- నిమ్మరసం తాగితే త్వరగా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారం తక్కువ తినే అవకాశముంది. తక్కువ ఆహారం తింటే బరువు తగ్గుతారు.
- నిమ్మరసం తాగితే ముత్రాశయంలోని సిట్రేట్ విలువలు పెరుగుతాయి. సిట్రేట్ విలువలు పెరిగితే కిడ్నీలో రాళ్లు ఏర్పడవు.
- నిమ్మవాసన వల్ల ఒత్తిడి ఆందోళన తగ్గుతాయి. ❑

# బ్యాగులో ఇవి మర్చిపోవద్దు..

బయటకు వెళ్లాక ఏ క్షణాన ఏ అవసరం వస్తుందో తెలీదు. అమ్మాయిలం కదా! కొన్నింటికి ఎవరి సాయం అడగలేని పరిస్థితి రావొచ్చు. అందుకే ముందు జాగ్రత్తగా హ్యాండ్ బ్యాగులో ఏ వస్తువులు పెట్టుకవోఆలనేది ఓ సారి చూసేయండి.



- బయటకు వెళ్లేటప్పుడు బ్యాగులో శానిటరీ ప్యాడ్స్ తప్పనిసరి. ఎందుకంటే ఒక్కోసారి అనుకున్న సమయం కన్నా ముందే పీరియడ్స్ వచ్చే అవకాశం ఉంది. అలానే కొన్ని అత్యవసర మందులతో పాటు బ్యాండ్ ఎయిడ్ వంటి ప్రథమ చికిత్సకు సంబంధించిన ఔషధాలూ అందుబాటులో ఉంచుకోండి.
- ఇప్పుడు అన్నీ కార్డులూ, యూపిఐ చెల్లింపులే కదా అని భావించి నగదును దగ్గర ఉంచుకోవాల్సిన అవసరం లేదనుకోవద్దు. అత్యవసర పరిస్థితుల కోసమైనా కొంత మొత్తాన్ని మీ దగ్గర ఉంచుకోండి. మీ ఐడెంటిటీని తెలిపే ఆధార్, పాన్ వంటి కొన్ని ధ్రువ పత్రాలను మీ దగ్గర పెట్టుకోండి. అత్యవసర పరిస్థితుల్లో మీ కుటుంబాన్ని చేరుకోవడానికి ఇవి సాయపడతాయి.
- కాలమేదైనా గొడుగు ఎప్పుడూ వెంట ఉంచుకుంటే మేలు. ఓ నీళ్ల సీసా ఉంటే అలసటగా అనిపించినా, కళ్లు తిరిగినా ఉపయోగపడుతుంది. తినడానికి చాక్లెట్లు, బిస్కెట్లూ కూడా పెట్టుకుంటే ఆకలిని నియంత్రించుకోవచ్చు.
- ఫోన్ మాత్రమే వెంట ఉంటే సరిపోతుంది అనుకోవద్దు. పవర్‌బ్యాంక్, పోర్టబుల్ ఛార్జర్ వంటివీ అవసరమే.
- పోకిరీల భయం ఉందా? అయితే మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి బ్యాగులో తప్పనిసరిగా పేప్పర్ స్ప్రే వంటి ఆత్మరక్షణ ఆయుధాలు ఉంచుకోవాల్సిందే.
- బయట వివిధ రకాల వ్యాధులు వేగంగా వ్యాపిస్తుంటాయి. మన చుట్టు ప్రాణాంతకమైన సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియా ఉంటాయి. వాటి నుంచి భద్రంగా ఉండాలనుకుంటే బ్యాగులో శానిటైజర్ తప్పనిసరిగా ఉంచుకోవాలి.
- గాలిలో ఉండే దుమ్మూధూళీ ముఖంపై చేరుతుంది. కాబట్టి వెంట ఓ ఫేస్‌వాష్‌నీ పెట్టుకోండి. కొన్ని సందర్భాల్లో హెయిర్ బ్యాండ్స్, సేఫ్టీ పిన్నుల అవసరం ఉండొచ్చు. అన్నట్లు ఓ దారపు రీలు, సేదీ కూడా బ్యాగులో ఉంటే ఏ ఇబ్బంది ఎదురైనా అధిగమించేయొచ్చు. ❑

# మొక్కకు మాత్ర..

**అప్పటి వరకు పచ్చగా ఉండే ఆకులన్నీ పసుపుగా మారి రాలిపోతుంటాయి. చూస్తుండగానే కళకళలాడే మొక్క ఎండిపోతుంది. సమస్య గుర్తించి వెంటనే పాటించే చిట్కాలు మొక్కలను తిరిగి బతికేలా చేస్తాయి. అవేంటో చూద్దాం..**

**అదనపు నీటిని..** అలవాటుగా ప్రతిరోజూ మొక్కలకు నీటిని అందిస్తుంటాం. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు నీరు అదనంగా చేరి వేర్లు కుళ్లిపోయే ప్రమాదం ఉంటుంది. చూస్తుంగానే మొక్క చనిపోతుంది. ఆకులు మొక్క ఆరోగ్యాన్ని చెబుతుంటాయి. వీటిలో తేడా కనిపిస్తే తొట్టెలో తేమను పరిశీలించాలి. నీటి శాతం ఎక్కువగ ఉంటే కాస్తంత ఎరువు కలిపిన మట్టిని తొట్టెలో సర్దితే అదనపునీటిని పిల్చుకొంటుంది. అలాగే తొట్టెలో ఓవైపు మట్టిని తొలగించి చిన్న స్పాంజిని ఉంచినా.. అదనపు నీటిని పీల్చుకుంటుంది.

**కలిపితేనే..** తొట్టెలో మొక్కను నాటే ముందు పూర్తిగా మట్టి నింపకూడదు. వారం పది రోజులకు గట్టిపడి వేర్లకు ఆక్సిజన్ అందదు. మట్టికి రెండింతలు కోకోపిట్, గుప్పెడు సేంద్రియ ఎరువు కలిపిన మిశ్రమాన్ని నింపి మొక్క నాటితే ఆరోగ్యంగా పెరుగుతుంది. మొక్క పెదుగుదలకు కావాల్సిన నైట్రోజన్ కోసం గ్రీన్ టీ పొడిని మొక్క అడుగున వేస్తే చాలు , కీటకాలను మొక్కల ఆకుల వెనక కంటికి కనిపించని కీటకాలుంటాయి. వీటివల్ల ఆకులు చుట్టుకొని పోయి వడిలిపోతాయి. అశ్రద్ధ చేస్తే మొత్తం మొక్కకే ప్రమాదం వాటిల్లుతుంది. ఆరేడు తొడిమలు తీసిన పండు మిరపకాయలను మిక్సీలో మెత్తగా చేయాలి. ఈ మిశ్రమానికి నాలుగింతలు నీటిని కలిపి మొక్కకు స్ప్రే చేస్తే చాలు.

**మాత్రతో..** ఎసిటామినోఫెన్ లేదా ఆస్ప్రిన్ మాత్రను లీటరు నీళ్లలో కలిపి ఇండోర్ మొక్కలపై చల్లితే బ్యాక్టీరియా ఉండదు. మొక్కలు నిస్సత్తువగా కనిపిస్తే పారాసెటమాల్ మాత్రను మొక్క మొదట్లో ఉంచాలి.



ప్రస్తుతం మార్కెట్‌లో మొక్కలకు ఎరువులతో చేస్తున్న మాత్రలు ప్రత్యేకంగా దొరుకుతున్నాయి. వాటిని నెలకొకటి చొప్పున వేసినా మొక్క తాజాగా ఉంటుంది. అలాగే పుదీనా, కొత్తిమీర, తోటకూర వంటి ఆకుకూరల తొట్టెల్లో పాలు, మట్టి సమానపాళ్లలో కలిపిన మిశ్రమాన్ని వేసే మొక్కలకు కావాల్సిన కాల్షియం అందుతుంది. ❑

# కిస్‌మిస్‌తో కొండంత ఆరోగ్యం..

**ఇంట్లో పాయసం, పరమాన్నం.. వంటివి చేసినప్పుడు/ఎండు ద్రాక్ష చేయడం మనకు అలవాటే! అయితే వీటిని తింటే బరువు పెరుగుతామోనని భయం కొందరిలో ఉంటుంది. కానీ మితంగా తింటే కిస్‌మిస్ వల్ల బోలెడన్ని ఆరోగ్య ప్రయోనాలున్నా యంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం ...**



❖ పోషకాలు మెండుగా ఉండే ఆహార పదార్థాల్లో కిస్‌మిస్ కూడా ఒకటి రక్తంలో ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరగాలంటే ప్రొటీన్లు అవసరం. ఈ పోషకం ఎక్కువగా ఉందే కిస్‌మిస్ ఇందుకు దోహదం చేస్తుంది. అలేగే ఇందులో ఐరన్ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల హెమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఇక పొటాషియం , ఫైటో న్యూట్రియంట్లు ఎండ ద్రాక్షలో ఎక్కువగానే ఉంటాయి.

❖ ఆకలిగా ఉన్నప్పుడు, అలసగా అనిపించినప్పుడు కిస్‌మిస్ తింటే తక్షణ శక్తిని పొందచ్చు. వీటిలో కార్బోహైడ్రేటు, సహజ.సిద్ధమైన చక్కెరలు పుష్కలంగా పుష్కలంగా ఉండడమే దనికి కారణం. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసే అలవాటు ఉన్నవారు ఔమిస్ తీసుకోవటం వల్ల అలసట దరిచేరకుండా శక్తిని కోల్పోకుండా జాగ్రత్త పడచ్చు.



❖ ఎముకలు బలంగా ఉండాలంటే శరీరానికి 'బోరాన్' అనే పదార్థం చాలా అవసరం. ఇది కిస్‌మిస్‌లో ఎక్కువగా దొరుకుతుంది. ఎముకలకు దృఢత్వాన్ని అందించడంతో పాటు మెనోపాజ్ దశలో ఎదురయ్యే ఆస్టియోపొరోసిస్ సమస్యను నివారించడంలో ఇది సమర్థంగా పనిచేస్తుంది.

❖ దంతక్షయం, పళ్లు పుచ్చిపోవడం, పెళుసుబారండం.. వంటి సమస్యలను చెక్ పెట్టాలంటే కిస్‌మిస్‌ని రోజూ ఆహారంలో భాగం చేసుకోఆల్సిందే కిస్‌మిస్‌లో ఉండే ఔషధ గుణాలు నోటి బ్యాక్టీరియాను నిర్మూలించి, దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

❖ కిస్‌మిస్‌లో ఉండే విటమిన్ 'ఎ' బీటా కెరోటిన్, బీటా కెరోటినాయిడ్ వంటి పోషకాలు కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్,యాంటీ బయోటిక్ గుణాలు వైరస్, బ్యార్టీరియాలతో పోరాడి జ్వరం వంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. ❑

# 23 నుండి టి20 సిరీస్

## విశాఖపట్నంలో తొలి మ్యాచ్

## హైదరాబాద్ వేదికగా

## డిసెంబరు 3న చివరి మ్యాచ్

## భారత్‌తో మరోసారి తలపడనున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** భారత్, ఆస్ట్రేలియా మధ్య నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనున్నాయి. ఈ సిరీస్ కింద జరుగనున్న ఐదు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తొలి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ప్రారంభం కానుంది. తదుపరి చివరి మ్యాచ్ డిసెంబరు 3తో ముగియనుంది. ఈ నెల 23న విశాఖపట్నంలోని వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి క్రికెట్ స్టేడియంలోను, 26వ తేదీన కేరళలోని తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం, 28వ తేదీన అస్సాంలోని గౌహతి వేదికగా బర్సాపారా క్రికెట్ స్టేడియం, డిసెంబరు 1వ తేదీన మహారాష్ట్రలోని నాగపూర్ విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో, చివరి మ్యాచ్ 3వ తేదీన హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలోనూ భారత్, ఆస్ట్రేలియా మధ్య రాత్రి 7 గంటల నుండి మ్యాచ్‌లు జరుగనున్నాయి.

అయితే ఈ మ్యాచ్‌లకు భారత్, ఆ స్ట్రేలియా నుండి కీలక ప్లేయర్లు పాల్గోవడం లేదు. ఈ మ్యాచ్‌లో ఆడే భారత్ జట్టులో యువ ఆటగాళ్లు ఉన్నారు. వీరిలో తిలక్ వర్మ, రింకు సింగ్, రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్ ఉన్నారు. అక్షర పటేల్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ భారత్ ఆల్ రౌండర్లు కాగా, హార్థిక్ పాండ్యా తదితరులు పాల్గొనున్నారు. హార్థిక్ పాండ్యా ప్రపంచ కప్ సమయంలో గాయం కారణంగా విశ్రాంతి తీసుకోవడంతో టీ20లో పాల్గొనబోతున్నాడు. ఇక ఆసియా క్రీడల్లో సుందర్, దూబే మంచి ప్రతిభ కనపరచగా, అక్షర్ గాయం నుండి కోలుకుని పునరాగమనం చేయనున్నాడు. జితేష్ శర్మ, రిషబ్ పంత్ కూడా ఉండే అవకాశం ఉంది. అయితే ఈ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ ఆడటం లేదు. వరల్డ్ కప్‌లో పాల్గొన్న వీరంతా విశ్రాంతి తీసుకోనున్నారు. ఆస్ట్రేలియా టీమ్‌లో మార్క్యూస్ స్టోనీస్, జెలెన్ మ్యాక్స్‌వెల్, తన్వీర్ సింగ్, నేతన్ ఎల్లీస్ తదితరులు ఉన్నారు. కాగా ఐదవ, చివరి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు డిసెంబరు 3 నుండి షెడ్యూల్ చేయబడింది. ఈ ఏడాది అగస్టులో ఐర్లాండ్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్ తొలి రెండు గేముల్లో ఆధిక్యం సాధించిన తర్వాత స్వదేశంలో భారత్ 2-0 సోర్కుతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వాతావరణం కారణంగా మూడో టీ20 రద్దయింది. అగస్టు 2023లో ఆస్ట్రేలియా తన ఆఖరి టీ20 సిరీస్‌ను విదేశీ పర్యటనలో ఆడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేఇయా మూడు గేములను సులువుగా గెలుచుకుంది. 3-0తో విజయం సాధించింది.



# వరల్డ్ కప్ పట్ల ఆసిస్ జట్టు అహంకారం

## ట్రోఫీపై కాళ్లు పెట్టి అవమానించిన మిచెల్ మార్ష్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ ట్రోఫీ పట్ల ఆస్ట్రేలియా జట్టుకు ఏ మాత్రం గౌరవ లేకపోగా, అవమానించేలా వ్యవహరించింది. గెలుపు అహంకారమో, బలుపో ఏమో వరల్డ్ కప్‌పై కాళ్లు పెట్టి తీవ్రంగా అవమానించడం ఇప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. వరల్డ్ గప్ గెలవడంతో ఆస్ట్రేలియా జట్టు సంబరాలు చేసుకుంటోంది. ట్రోఫీని తీసుకున్న తర్వాత ఆటగాళ్లు దాన్ని వారు బస చేసిన హోటల్ గదులకు తీసుకెళ్లారు. ఇంత వరకూ బాగానే ఉంది. అయితే హోటల్‌కు వెళ్లిన అక్కడ మందు పార్టీ చేసుకున్నారు. కాకపోతే సోఫాలో కూర్చుని చేతిలో బీరు బాటిల్‌తో ఉన్న ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ వరల్ కప్ ట్రోఫీపై కాళ్లు పెట్టడం వివాదాస్పదమవుతోంది. అంతేకాకుండా ఈ ఫొటోను సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)లో సైతం పోస్టు చేయడంపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తూ దుమ్మెత్తిపోస్తున్నారు. కనీసం కప్‌కు గౌరవం ఇవ్వాలి కదా, ఇంత బరి తెగింపా, కప్ అంటే అంత చులకనా అంటూ తిట్టిపోస్తున్నారు. ఆరోసారి కప్ గెలిచాక ఆసిస్ తన బుద్ధి చూపించిందంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వరల్డ్ కప్ అంటే అంత అహంకారమా అని ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.

## వరల్డ్ కప్ 2027కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వచ్చే వరల్డ్ కప్ 2027 మరో నాలుగేళ్లలో జరగబోతున్నాయి. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఉమ్మడిగా ఆతిథ్యమివ్వబోతున్నాయి. ఈ రెండు దేశాలతో పాటు, నమీబియా దేశం ప్రపంచ కప్‌ను హోస్ట్ చేయనుంది. ఈ టోర్నిలో పలు కీలక మార్పులు జరగనున్నాయి. 2023 వరల్డ్ కప్ 9 మ్యాచ్‌ల్లో 10 జట్లు ఆయా దేశాలతో తలపడ్డాయి. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన నాలుగు జట్లు సెమీస్‌కు చేరాయి. కాగా 2027 మ్యాచ్‌ల్లో 14 జట్లు పోటీలో నిలవబోతున్నాయి. ఈ జట్లను రెండేసి గ్రూప్‌లుగా విడదీస్తారు. ప్రతీ టీమ్ ఆరు జట్లతో తలపడుతుంది. తొలి నాలుగు స్థానాల్లో నిలిచే జట్టు సెమీస్‌కు చేరతాయి. అలాగే ఈ సారి 48 మ్యాచ్‌లు జరగ్గా, వచ్చే వరల్డ్ కప్‌లో వీటి సంఖ్య 54కు పెరగనుంది. వన్డే ర్యాంకింగ్స్‌లో 8 స్థానాలో నిలిచిన జట్లు నేరుగా ప్రపంచ కప్ ఆడనుండగా, అర్హత టోర్నిలో క్వాలిఫై అయిన మిగిలిన 4జట్లు వరల్డ్ కప్ సమరంలో పాల్గొనున్నాయి.

# వరల్డ్ కప్ కోసం మళ్లీ నిరీక్షణ

## మరో నాలుగేళ్లకు మెగా టోర్నీ

## అప్పటి భారత్ జట్టులో ఉండే దెవరు?

## రోహిత్, కోహ్లీ, షమీ తదితరులు ఔట్!

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** క్రికెట్‌లో వరల్డ్ కప్ సాధించి విశ్వ విజేతగా నిలవాలని 12 ఏళ్లుగా భారత్ నిరీక్షణ ఈ సారి కూడా ఫలించ లేదు. 2003 వరల్డ్ కప్ చరిత్ర ముగిసింది. ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా వరల్డ్ కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అయితే అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉన్న భారత్ ఈ సారి కచ్చితంగా ట్రోఫీని కొడుతుందని యావత్ భారత్‌తో, పాటుగా, వివిధ దేశాలు సైతం ఎంతో నమ్మకంగా ఉన్నాయి. కానీ చివరి మ్యాచ్‌లో భారత్ జట్టుకు కలిసి రాలేదు. వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించాలంటే మరో నాలుగేళ్ల పాటు భారత్‌కు ఈ నిరీక్షణ తప్పదు. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ప్లేయర్లు అప్పటి భారత్ జట్టులో ఎందరు ఉంటారనేది ఇప్పుడు భారత్ ముందున్న ప్రశ్న. ఈ టోర్నిలో ఆడిన పలువురు ప్లేయర్లు వయసు రీత్యా 2027 వరల్డ్ కప్ టోర్నిలో పాల్గొనే భారత్ జట్టులో ఉండే అవకాశాలు అరుదుగా ఉన్నాయి. ఫిట్‌నెస్ ఇబ్బందులతో ఆయా ప్లేయర్లు 2027లో జరిగే వరల్డ్ కప్‌లో వీరు కనిపించే పరిస్థితి ఉండకపోవచ్చనేది క్రికెట్ ప్రియుల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో భారత్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడటం కష్టమే అంటున్నారు. ప్రస్తుతం రోహిత్ శర్మ వయస్సు 36 ఏళ్లు. వచ్చే వరల్డ్ కప్ సమయానికి అతపే 40 ఏళ్లు పూర్తి చేసుకుంటాడు. ఈ వయస్సులో పూర్తి ఫిట్‌నెస్ సాధించడం కష్టమైన పనే అవుతుంది. ఇప్పటికే ఫిట్‌నెస్ సమస్యలతో రోహిత్ కొన్ని మ్యాచ్‌లు ఆడటం లేదు. ఇక మరో నాలుగేళ్లకు అంటే భారత్ జట్టు తరపున వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఆడగలడనేది సందేహాస్పదమే అవుతోంది. అలాగే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 35 సంవత్సరాలు. ఇప్పుడైతే విరాట్‌కు ఫిట్‌నెస్ పరంగా ఎటువంటి ఇబ్బందులూ ఎదురుకాలేదు. అయితే మరో నాలుగేళ్ల నాటికి అంటే 39 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి ఇప్పుడున్న ఫిట్‌నెస్‌తోనే ఉంటాడన్న నమ్మకం మాత్రం లేదు. అతడి ఆట తీరు ఇలాగే కొనసాగితే 2027 వరల్డ్ కప్‌లో మరోసారి ఆడే అవకాశం లభిస్తుంది. కానీ అది అంత సులువేం కాదనే వాదన వ్యక్తవుతోంది. అదేవిధంగా పేస్ బౌలర్ మహ్మద్ షమీ కూడా ప్రపంచ కప్‌కు గుడ్ బై చెప్పినట్లే. ప్రస్తుతం షమీ వయస్సు 33 సంవత్సరాలు కాగా, ఇంకో నాలుగేళ్లు జట్టులో కొనసాగే ఛాన్స్ దాదాపు లేనట్టే. దీంతో కెరీర్ అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న ఈ పేసర్ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడకపోచ్చు. ఇక స్పిన్ ఆల్ రౌండర్‌లు 37 ఏళ్ల రవిచంద్రన్ అశ్విన్, 34 సంవత్సరాల రవీంద్ర జడేజా కూడా వచ్చే 2027 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఆడే అవకాలు తక్కువగా ఉన్నాయి. దీంతో వచ్చే వరల్డ్ కప్‌లో ఇటువంటి ప్లేయర్లకు మళ్లీ ఎంత వరకూ భారత్ జట్టులో స్థానం ఉంటుందనేది సందేహాస్పదమే అవుతోంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో మహ్మద్ నబీ (38), డేవిడ్ వార్నర్ (37), స్టీవ్ స్మిత్ (34), స్టార్క్ (33), కేన్ విలియమ్సన్ (33), ట్రెంట్ బౌల్ట్ (34), టిమ్ సౌథీ (34), షకీబుల్ హాసన్, డేవిడ్ మలన్, మొయిన్ అలీ, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్, బవుమా, మిల్లర్, వాండర్ డసన్‌కు కూడా 2003 వరల్డ్ కప్ ఆఖరిది అవుతోంది.



# టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఆరుగురు భారత్ ఆటగాళ్లు

## సారథిగా రోహిత్‌ను ఎంపిక చేసిన అతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ 2023లో అత్యుత్తమంగా ఆడిన ఆటగాళ్లతో కూడిన జట్టును అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రకటించింది. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ముగిసిన మరుసటి రోజే సోమవారం క్రికెట్ మండలి తన అత్యుత్తమ జట్టును ప్రకటించింది. 11 మంది ఆటగాళ్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఎంపిక చేసింది. తన జట్టుకు 12వ ఆటగాడిని కూడా ఎంపిక చేసుకుంది. ఈ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు సారథిగా భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మను ఎంపిక చేసుకుంది. అలాగే దక్షిణాఫ్రికా యువ పేసర్ గెరాల్డ్ కోయెట్జీని 12వ ఆటగాడిగా ఎంచుకుంది. వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో వరుసగా 10 విజయాలు సాధించి ఫైనల్‌కు చేరిన భారత్ జట్టు నుండి ఏకంగా 6 గురు ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జట్టులో ఎంపిక చేసిన 12 మందిలో క్వింటన్ డికాక్, రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, డారిల్ మిచెల్, కెఎల్ రాహుల్ (కీపర్), గ్లెన్ మాక్స్‌వెల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, దిల్షాన్ మధుశంక, ఆడమ్ జంపా, మహ్మద్ షమీ, గెరాల్డ్ కోయెట్జీ ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచ కప్ 2023 సందడి ముగిసింది. భారత్ గడ్డపై అక్టోబరు 5వ తేదీన మొదలైన వరల్డ్ కప్ పండుగ ఈ నెల 19 తేదీతో ముగిసిపోయింది. నరేంద్ర మోదీ స్టేడియంలో రిగిన ఫైనల్స్‌లో 6 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఆరోసారి ట్రోఫీని కవసం చేసుకుంది. ఆ మరుసటిరోజునే క్రికెట్ మండలి ఈ టోర్నీలో ప్రతిభ కనపరచిన 12 మందితో జట్టును ఏర్పాటు చేయడం విశేషం.

## మహ్మద్ షమీని గుండెలకు హత్తుకున్న ప్రధాని మోడీ



**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ఎంతో ఆశలు పెట్టుకున్న వరల్డ్ కప్ చేజారిపోవడంతో యావత్ భారత్‌తో పాటు, రోహిత్ సే తీవ్ర విచారంలో మునిగిపోయింది. ఫైనల్ మ్యాచ్ ముగిసిన తదుపరి భారత్ జట్టు డ్రెస్సింగ్ రూంలో సీరియస్ వాతావరణం నెలకొంది. మోడల్ సెర్మనీలో ఆటగాళ్ల ముఖాలపై నవ్వు కనిపించినా, గుండెల్లో బాధ సుడులు తిరుగుతోంది. ఈ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డ్రెస్సింగ్ రూమ్‌లోకి అడుగుపెట్టారు. విచారంలో ఉన్న ఆటగాళ్ల మనసులు తేలికపరిచేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలవడాన్ని జీర్ణించుకోలేని భారత్ స్టార్ పేసర్ మహ్మద్ షమీ పడుతున్న తీవ్ర మనోవేదనకు ప్రధాని గుర్తించి సమదాయించే యత్నం చేశారు. షమీని ప్రధాని అప్యాయంగా దగ్గరికి తీసుకుని హృదయానికి హత్తుకున్నారు. వీపుపై చేయి వేసి వాత్సల్యంతో నిమురుతూ షమీని ఊరడించారు. దీనికి సంబంధించిన ఫొటోను షమీ సోషల్ మీడియలో పంచుకున్నాడు. "దురదృష్టవశాత్తూ నిన్న (19వ తేదీ) మాకు కలిసి రాలేదు. ఈ టోర్నీ ఆసాంతం భారత్ జట్టుకు, నాకు మద్దతుగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు. ప్రత్యేకంగా మా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చి మాలో స్ఫూర్తిని ఇనుమడింపచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. మేం తప్పకుండా పుంజుకుంటాం" అని షమీ ఎక్స్ (ట్విట్టర్)లో ట్వీట్ చేశాడు.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీ 37 పాయింట్లు క్షీణించి 19,694 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 139 పాయింట్లు నష్టపోయి 65,655 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు దిగిరావడం, అమెరికా బాండ్లపై రాబడులు తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు కలిసివచ్చినట్లు తెలుస్తోంది. ఈ వారం ఫెడ్ రిజర్వ్ మినిట్స్ సమావేశం ఉండడంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొంత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మాల్‌క్యాప్ స్టాక్‌లు అంతగా నష్టాల్లోకి వెళ్లడం లేదని, కానీ లార్జ్‌క్యాప్ కంపెనీలు మంచి డిస్కౌంట్లో ట్రేడవుతున్నాయని కొందరు నిపుణులు తెలియచేస్తున్నారు. అయితే మంచి లార్జ్‌క్యాప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా లాభాలు సంపాదించవచ్చని సూచిస్తున్నారు. భారతీ ఎయిర్‌టెల్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, టైటాన్, ఎస్‌బిఐ స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. బాజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా వంటి కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.



## ప్రభుత్వ ఖజానాకు సహారా సొమ్ము!

**ముంబై, నవంబరు 20:** సహారా ఇండియా అధినేత సుబ్రతా రాయ్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అయితే అసలు ఆయన మరణించిన తర్వాత కేసు ఏమౌతుంది? దాచుకున్న డబ్బులు పెట్టుబడిదారులకు వస్తాయా? అనే అనుమానాలు పెద్ద చర్చకు దారితీశాయి. ఈ క్రమంలో చిన్న మొత్తాలను సహారాలో దాచుకున్న లక్షలాది పెట్టుబడిదారుల సొమ్ము ఏమవుతుందనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. నివేదికల ప్రకారం ప్రస్తుతం సహారా-సెబి రిఫండ్ ఖాతాలో క్లెయిమ్ చేయబడని నిధులను ఏకీకృత ఫండ్‌కు బదిలీ చేయాలనే ఆలోచన పరిగణించబడుతోంది. దీనిపై ప్రభుత్వం న్యాయ సలహా తీసుకుంటోంది. దీనివల్ల భవిష్యత్తులో పెట్టుబడిదారులు తమ రీఫండ్‌ను క్లెయిమ్ చేసినప్పుడు డబ్బు తిరిగి ఇవ్వబడుతుంది. ఈ యేడాది మార్చి 31 వరకు 48,326 ఖాతాలకు రూ.138 కోట్లు బదిలీ అయ్యాయి. క్లెయిమ్ చేయని డబ్బును సంక్షేమ పథకానికి ఉపయోగించవచ్చని ఒక అధికారి చెప్పారు. సహారా గ్రూప్ నుంచి మొత్తం రూ.25,163 కోట్లు రికవరీఅయ్యాయి. ఈ మొత్తం సొమ్ము ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేయబడింది. వాస్తవానికి 2012లో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి తన ఆర్డర్‌లో పెట్టుబడిదారుల డబ్బును వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని సహారా గ్రూప్ కంపెనీలను ఆదేశించిన విషయం విదితమే. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. పెట్టుబడిదారులను గుర్తించలేకపోయినట్లయితే ఆ నిధులను ప్రభుత్వానికి జమ చేస్తామని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ యేడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూ.5వేల కోట్లు కేంద్ర సహకారా సంఘాల రిజిస్ట్రార్‌కు బదిలీ చేయబడ్డాయి. కొత్త ఆర్డర్ ప్రకారం డబ్బును 9 నెలల్లో పెట్టుబడిదారుల ఖాతాలకు బదిలీ చేయాలి. లేకుండా డబ్బు మళ్లీ సహారా-సెబి రీఫండ్ ఖాతాకు పంపబడుతుంది. డబ్బును తిరిగి వెనక్కి అందించేందుకు వీలుగా రీఫండ్ పోర్టల్ రూపొందించబడినప్పటికీ, ఇంకా పెద్ద సంఖ్యలో హక్కుదారులు తమ సొమ్ము తీసుకునేందుకు ముందుకు రాలేదు. పోర్టల్‌కి వెళ్లి తన రశీదును అప్‌లోడ్ చేయడం ద్వారా వాపసు పొందవచ్చు. అలాగే పోర్టల్‌లో అందించిన ఫారమ్ నింపి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.



## టిసిఎస్ చేతికి ఆస్ట్రేలియా స్టాక్ మార్కెట్

**ముంబై, నవంబరు 20:** అనిశ్చిత వ్యాపార వాతావరణంలో దేశీయ టెక్ కంపెనీలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజం టిసిఎస్ ఆస్ట్రేలియా నుంచి మంచి డీల్ కొట్టేసింది. ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆపరేటర్ ఎఎస్ఎక్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు తన క్లియరింగ్ అండ్ సెటిల్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ని తిరిగి నిర్మించడానికి నియమించుకున్నట్లు వెల్లడించింది. అనేక విమర్శలు ఎదుర్కొన్న తర్వాత బ్లాక్‌చెయిన్ ఆధారిత ప్రయత్నాన్ని విరమించుకుని తాజా చర్యకు ఉపక్రమించింది. 2017లో ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్ఛేంజ్ తీసుకున్న నిర్ణయం నుంచి తాజాగా నిష్క్రమించింది. ఎఎస్ఎక్స్ దాని వినియోగదారులు ప్రమాదకరమని భావించే 'బిగ్ బ్యాంగ్' మార్పు కాకుండా దశలవారీగా కొత్త సాఫ్ట్‌వేర్‌కి మారుతోంది. అయితే దీనికి సమయం పడుతుంది. ఈ క్రమంలో భారతదేశానికి చెందిన టెక్ దిగ్గజం టిసిఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఫిన్లాండ్, కెనడాతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎక్ఛేంజీలు ఎఎస్ఎక్స్ క్లియరింగ్ హౌస్ ఎలక్ట్రానిక్ సబ్‌రిజిస్టర్ సిస్టమ్ లేదా చెస్ కోసం నిర్వహించగల ఫంక్షన్ల కోసం ఉపయోగిస్తున్నాయని ఆస్ట్రేలియన్ ఎక్ఛేంజ్ సోమవారం తెలిపింది. వాస్తవానికి ఆస్ట్రేలియా స్టాక్ ఎక్ఛేంజీ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారంగా నిర్మించిన టెక్నాలజీలో కోడ్‌లో చాలా తప్పులు ఉన్నాయని, వాటిని తిరిగి రీరైట్ చేయాలని సమీక్షలో వెల్లడికావడంతో తన ప్రయత్నాలను రద్దు చేసుకుంది.




## ఎల్‌అండ్‌టికి ఖతార్ రూ.111.30 కోట్లు జరిమానా

**ముంబై, నవంబరు 20:** దిగ్గజ కంపెనీ లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్‌కు ఖతార్ పన్నుశాఖ రూ.111.30 కోట్లు, రూ.127.60 కోట్ల చొప్పున రెండు జరిమానాలు విధించినట్లు ఎల్‌అండ్‌టి తెలిపింది. సోమవారం కంపెనీ షేర్లు రూ.3,090.15 స్థాయిలో ట్రేడవుతున్నాయి. మార్చి 2017 నుంచి మార్చి 2018 మధ్యకాలంలో కంపెనీపై ఈ జరిమానా విధించబడింది. ఈ జరిమానాపై కంపెనీ తన పిటిషన్‌ను దాఖలు చేయనుంది. కంపెనీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో రెండవ అతిపెద్ద నిర్మాణ సంస్థగా కొనసాగుతోంది. లార్సెన్ అండ్ టూబ్రో హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలో పెద్దకాంట్రాక్టును పొందింది. కంపెనీ రూ.15 వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులను అల్ట్రా మెగా కేటగిరీలో వర్గీకరిస్తుంది. ఎల్‌అండ్‌టి హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలోని ఒక ప్రసిద్ధ కస్టమర్ నుంచి పెద్దకాంట్రాక్ట్ కోసం లెటరన ఆఫ్ ఇంటెంట్‌ను అందుకున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. కొత్త కస్టమర్ నుంచి ఈ ప్రధాన ఒప్పందం మాసామర్థ్యాలకు ప్రపంచ ఆమోదాన్ని పునరుద్ఘాటిస్తుందని ఎల్‌అండ్‌టి హోల్ టైమ్ డైరెక్టర్‌అండ్‌సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం శర్మ పేర్కొన్నారు.




## క్షీణించిన 'సన్‌రెస్ట్ లైఫ్' షేర్లు

**ముంబై, నవంబరు 20:** ఎస్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రూ.84 రేట్ల వద్ద షేర్లు ఫ్లాట్ లిస్టింగ్‌ను నమోదుచేశాయి. అయితే కొద్ది సేపటికే షేర్లు 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో షేరు ధర ఒక్కసారిగా రూ.79.80 స్థాయికి పడిపోయింది. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సమయంలో సన్‌రెస్ట్ లైఫన సైన్సెస్ లిమిటెడ్ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.84గా నిర్ణయించింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కోసం లాట్ సైజుకు 1600 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1,4,000 పందెం వేయాల్సి వచ్చింది. సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రిటైలర్ల కోసం నవంబర్ 7 నుంచి నవంబరు 9 వరకు తెరచి ఉంది. అలాగే నవంబరు 15న దరఖాస్తుదారులకు షేర్ల కేటాయింపు జరిగింది. తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి కంపెనీ రూ.10.85 కోట్లను సమీకరించింది. ఐపిఒ తెరవబడిన మూడు రోజుల్లో 62 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. కేవలం చివరి రోజున మొత్తం 48 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఐపిఒ తర్వాత ప్రమోటర్ల వాటా 100 శాతం నుంచి 69.91 శాతానికి తగ్గింది.




## మైక్రోసాఫ్ట్‌కు సామ్ ఆల్ట్‌మాన్..

**వాషింగ్టన్, నవంబరు 20:** ఓపెన్‌ఎఐ ఇటీవల కంపెనీ సిఇఒ సామన ఆల్ట్‌మాన్‌ను కంపెనీ నుంచి తొలగించింది. ఆయన పనితీరుతో సంతృప్తి చెందలేదంటూ బోర్డు దీనికి కారణంగా పేర్కొంది. అయితే తొలగింపు జరిగిన రోజుల వ్యవధిలోనే ఈ వ్యవహారంలోకి ప్రపంచ టెక్ దిగ్గజ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్ రంగంలోకి దిగింది. దీంతో మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మాన్ ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌లో చేరబోతున్నారని వెల్లడైంది. ఇదే క్రమంలో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్ మ్యాన్ కూడా మైక్రోసాఫ్ట్‌లో చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సామ్, గ్రిగ్‌తో పాటు వారి బృందం చేరికను మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ధృవీకరించారు. మైక్రోసాఫ్ట్ ప్రకటనపై ఎలాన్ మస్క్ కూడా స్పందించారు. సామన టీమ్ విజయవంతం కావడానికి అవసరమైన వనరులను అందించడానికి తాము ఎదురు చూస్తున్నామని సత్య నాదెళ్ల తన ట్వీట్‌లో వెల్లడించారు. సామ్ ఆల్ట్‌మాన్ తొలగించబడిన తర్వాత ఓపెన్‌ఎఐ పెట్టుబడిదారులు ఆయనను తిరిగి నియమించుకోమని కంపెనీ బోర్డుపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఓపెన్‌ఎఐ బోర్డు తర్వాత సంస్థకు సిఇఒగా తిరిగి రావడానికి సామ్ ఆల్ట్‌మాన్‌తో చర్చలు ప్రారంభించింది. అయితే ఇకపై సామ్ ఆల్ట్‌మన్ మైక్రోసాఫ్ట్‌తో కలిసి పని చేయనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించడం సంచలనంగా మారింది. ప్రస్తుతం ఉన్న వ్యాపార వాతావరణంలో గూగుల్ బార్డ్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు అవసరమైన సాంకేతికత పూర్తిస్థాయిలో మైక్రోసాఫ్ట్ వద్ద సంసిద్ధంగా సామ్ రూపంలో ఉంటుందని ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.